శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

సిఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.5లక్షలు అందజేసిన ఓవెల్ యాజమాన్యం

నెల్లూరు, డిసెంబరు16 ప్రభాతవార్త-విద్య నగరంలోని ఓవెల్ విద్యాసంస్థల యాజమాన్యం ముఖ్య మంత్రి సహాయనిధికి రూ.5లక్షల నగుదను అందజేసి వారి బాధ్యతల ను చాటుకున్నారు. సోమవారం నగ రంలోని స్థానిక రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి చేతులమీదుగా ఓవెల్ విద్యాసంస్థల డైరెక్టర్ రంగిశెట్టి వేణు రూ.5లక్షల చెక్‌ను సిఎం రిలీఫ్ ఫండ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కోటంరెడ్డిమాట్లాడుతు సిఎం రిలీఫ్ ఫండ్ కు తమ వంతు బాధ్యతగా ఓవెల్ విద్యాసంస్థల నిర్వాహకులు రూ.5లక్షలను అందించటం సంతోషంగా ఉందన్నారు. విద్యాసంస్థల డైరెక్టర్ ఆర్.వేణు మాట్లాడుతు ఇటీవల తమ విద్యాసంస్థల్లోని అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అందరి సహకారంలో ఈ ఐదులక్షలను సేకరించటం జరిగిందని, దీనిని నాయకులు కోటంరెడ్డి చేతులమీదుగా సహాయనిధికి అందించటం మిక్కిలి సంతోషంగా ఉందన్నారు. నగదు సేకరణకు తమకు సహకరించిన అందరికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా విద్యాసంస్థల డైరెక్టర్ కోటంరెడ్డిని శాలువాకప్పి, పుష్పగుచ్చాలు అందించి ఘనంగా సత్కరించారు. విద్యాసంస్థల జిఎం మహదేవ్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంధన పొదుపు వారోత్సవాలను విజయవంతం చేయండి

నెల్లూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త-వైద్యం జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్సీ, సర్వేపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని వేదాయపాలెంలో ఉన్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కార్యాలయంలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలకు సంబంధించిన గోడపత్రాలను సర్వేపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు వనరులను పరిరక్షించడంలో కీలకపాత్ర పోషిస్తాయన్నారు. ప్రజలకు ఇంధన పొదుపుపై అవగాహన కల్పించాలన్నారు. 20వ తేదీ వరకు ఈ వారోత్సవాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ రూరల్ డివిజన్ ఏ.సోమశేఖర్‌రెడ్డి, ముత్తుకూరు డిప్యూటీఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ రాము, పొదలకూరు డిప్యూటీ ఇంజనీరింగ్ పి.సుబ్రహ్మణ్యంలు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌చే పోస్టర్ ఆవిష్కరణ

నెల్లూరు అర్బన్, డిసెంబర్ 16, ప్రభాతవార్త జాతీయ ఇంధన పొదుపు వారోత్సవా ల్లో భాగంగా విద్యుత్ విని యోగదారులకు అవగాహన కల్పించుటకు ఈ నెల 20వ తేది వరకు విద్యుత్ పొదుపు వారోత్సవాలు జరుగుతాయని దీనికి సంబంధించిన పోస్టర్లను, కరపత్రికలను సోమవారంకలెక్టర్ ఓ ఆనంద్, ఐఏఎస్ డి.ఆర్.ఓ.విజయ్ భాస్కర్ ఆవిష్కరించడం జరిగింది. సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ సోమశేఖర్ రెడ్డి,పరందామయ్య,రమేష్ చౌదరి, శ్రీధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ అశోక్, మధుసూదన్ రెడ్డి, సునీల్, కిరణ్, అసిస్టెంట్ ఇంజనీర్ సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

సాగునీటి కాలువలో పిల్లర్లు వేసి ఆక్రమణలు

అల్లూరు డిసెంబర్ 16 ప్రభాతవార్త : అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని అల్లూరు వాటర్ ట్యాంక్ దగ్గర్లో రైతులకు సాగునీటిని అందించే పారుదల కాలువలో పిల్లర్లు వేసి ఆక్రమణలు చేయడం వల్ల రైతులకు సాగునీ టి పారుదలకు అడ్డంకులు ఏర్పడి ఇబ్బందులు గురవుతున్నారు అని సోమవారం రైతులు అల్లూరు తహశీల్దార్ లక్ష్మీనారాయణకు ఇరిగేషన్ ఏఈ సురేంద్రకు వినతిపత్రం అందజేసి సాగునీటి పారుదలకు అడ్డంకులు తొలగించాలని రైతులు కోరగా సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని అధికారులు రైతులకు తెలిపారు

ప్రజా పరిష్కార వేదికలో మహిళలకు తప్పని కష్టాలు

నెల్లూరు అర్బన్, డిసెంబర్ 16, ప్రభాతవార్త సోమవారం కలెక్టరేట్ ప్రాంగాణం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అధిక సంఖ్య మహిళలు రావడంతో ఆన్లైన్లో వద్ద ప్రజలకు తోపులాట్లు జరుగుతుంది ఇక్కడ పురుషులకు మహిళలకు ఒకే కౌంటర్ కావడంతో మహిళలు తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారు. పురుషులు నెట్టుకొని లోపలికి వెళ్ళిపోయి ఆన్లైన్లో త్వరగా చేసుకుని వచ్చేస్తున్నారు మహిళలు కావడంతో ఆన్లైన్ కౌంటర్లు కాళీ అయ్యాక తమ అర్జీ ఆన్లైన్ చేయించుకొని రావాల్సిన పరిస్థితి జిల్లా కలెక్టర్ చరవ తీసుకొని ప్రత్యేక కౌంటర్ ఇవ్వాలని మహిళలు కోరుతున్నారు.

వీధి వ్యాపారులకు రుణాల మంజూరు ప్రణాళికాబద్ధంగా చేయండి
మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్

నెల్లూరు కార్పొరేషన్,డిసెంబర్ 16,ప్రభాతవార్త : వీధి వ్యాపారుల సంక్షేమానికై కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల నిర్దేశాల మేరకు నగరంలో ప్రయోగాత్మకంగా "స్మార్ట్ స్ట్రీట్ బజార్" ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, అన్ని ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో అర్హులైన లబ్ధిదారులకు రుణాలను మంజూరు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని తేజ్ భరత్ తెలియజేశారు. నెల్లూరు నగరపాలక సంస్థ టౌన్ వెండింగ్ కమిటీ చైర్మన్ అధ్యక్షునిగా కమిషనర్ సూర్య తేజ ఆధ్వర్యంలో సమావేశాన్ని కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మిషన్ డైరెక్టర్ మాట్లాడుతూ నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని వీధి వ్యాపారులకు మెరుగైన జీవనోపాధి వసతులు కల్పించేందుకు పట్టణ పురపాలక శాఖా మంత్రి పి.నారాయణ ఆలోచనల మేరకు స్థానిక సత్యనారాయణ పురం మైపాడు గేట్ జాఫర్ సాహెబ్ కాలువ ప్రాంతంలో 200 దుకాణాలను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. మూవబుల్ కంటైనర్ లలో 4 షాపుల నిర్మాణం, సోలార్ విద్యుత్ కనక్షన్లు, ప్రాంగణంలో ఆహ్లాదకరమైన పచ్చదనం, పార్కింగ్ సౌకర్యం, కంటైనర్లపై కూర్చుని ఆహార పదార్థాలు తినే హోటల్ లాంటి సౌకర్యం, ఉచిత వైఫై సౌకర్యం, సెల్ఫీ పాయింట్ నిర్మాణం, మరుగుదొడ్లు, అందమైన వీధి దీపాలు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తేనున్నామని వివరించారు. నగరపాలక సంస్థ, మెప్మా విభాగం, వివిధ బ్యాంకుల ప్రతినిధులు సమన్వయం చేసుకొని అర్హులైన లబ్ధిదారులకు అవసరమైన మేరకు రుణాలను మంజూరు చేయాలని ఆయన సూచించారు. వీధి వ్యాపారుల ఆర్థిక అభివృద్ధి, భద్రతల కోసం రూపొందించిన టౌన్ వెండింగ్ కమిటీ ద్వారా అవసరమైన అన్ని చర్యలను వేగవంతంగా పూర్తి చేసి ప్రాజెక్టును త్వరగా అందుబాటులోకి తేవాలని మిషన్ డైరెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ నందన్, మెప్మా పి.డి రాధమ్మ, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ ఎస్.ఈ రామ్ మోహన్ రావు, టి.పి.అర్.ఓ బాలకృష్ణ, లీ.డీ.ఎం.ప్రదీప్, బ్యాంకుల ప్రతినిధులు , మెప్మ స్టేట్ మిషన్ మేనేజర్స్ ఆదినారాయణ, శ్రీనివాసులు, ప్రభావతి పాల్గొన్నారు.

కండలేరులో 55.568 టీయంసీల నిటిమట్టం

కండలేరుడ్యాం (రాపూరు), డిసెంబరు16, ప్రభాతవార్త : మండలంలోని కండలేరు జలాశయంలో సోమవారం ఉదయానికి 55.568 టీయంసీల నిటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ఇందులో సోమశిల.కండలేరు వరద కాలువ ద్వారా 1100 క్యూసెక్కులు,వరదనీటి రూపేణా 750 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1850 క్యూసెక్కులు ఇన్‌ఫ్లోగా జలాశయంలోకి వస్తుండగా అవుట్‌ఫ్లోగా జలాశయం హెడ్ రెగ్యులేటర్ నుండి 615 క్యూసెక్కులు,లో లెవల్ స్లూయిస్ ద్వారా 10 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 120 క్యూసెక్కులు చోప్పున మొత్తం 745 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

పీజిఆర్ఎస్‌లో సమస్యల వెల్లువ

సమస్యల, అర్జీదారులతో అట్టూడికిన కలెక్టరేట్
పరిష్కార వేదికలో మహిళలకు తప్పని కష్టాలు
పరిష్కార వేదికకు 244 అర్జీలు
మధ్యాహ్నం 3 గంటల వరకు సాగిన సమస్యల వెల్లువ

నెల్లూరు అర్బన్, డిసెంబర్ 16, ప్రభాతవార్త ప్రజా విజ్ఞప్తులను పరిష్కరించే దిశలో అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించిన జిల్లా కలెక్టర్ అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండల కేంద్రాల్లో జరుగు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు వివిధ శాఖల మండల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. మండల స్థాయిలోనే పరిష్కారమయ్యే సమస్యలను స్థానికంగానే పరిష్కరించాలని, ఆయా అర్జీదారులు జిల్లా కేంద్రం వరకు రానవసరం లేకుండా నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు వ్యక్తిగత శ్రద్ధ పెట్టాలన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 244 అర్జీలు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 244 అర్జీలు వచ్చాయి. వీటిలో ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించి 120, మున్సిపల్ శాఖకు సంబంధించి 16, సర్వేకు 16, పంచాయతీ రాజ్ శాఖకు 19, సివిల్ సప్లయిస్‌కు విభాగానికి సంబంధించి 12 అర్జీలు అందాయి.

ఎల్ ఇ డి బల్బును వాడుదాం.. విద్యుత్తును ఆదా చేద్దాం ఈ నెల 14 నుండి 20 వరకు జాతీయ ఇంధన వారోత్సవాలు నిర్వహిస్తున్నాం,సాంప్రదాయ బల్బుల స్థానంలో ఎల్ఈడి బల్బులను వాడాలని ,తద్వారా 60 శాతానికి పైగా విద్యుత్ ను ఆదా చేయవచ్చని తెలిపే ప్రచార వాల్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు.

కలెక్టరేట్లో ఓ రైతు ఆత్మహత్యాయత్నం పొదలకూరు మండల పరిధిలో బిరదవోలు గ్రామం బీసీ కులానికి చెందిన ఓ వృద్ధాప్య వ్యక్తి తన భూమిని కొంతమంది ఆక్రమించారని అధికారులు చుట్టు కాళ్లు అరిగేలా తిరిగిన ఇంతవరకు న్యాయం జరగలేదని ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్న పెద్దాయనను వెంటనే పోలీసులు అడ్డగించి వారిని కలెక్టర్ దగ్గర తీసుకువెళ్లి వారి సమస్యను వివరించడం జరిగింది.

యువతను తప్పుదోవ పట్టిస్తున్న పాఠశాల టీచర్ పై చర్యలు తీసుకోండి కలువాయి మండలం ఉయ్యాల పల్లి గ్రామం లో మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గవర్నమెంట్ టీచర్ గా పని చేస్తున్న ,తుమ్మిశెట్టి రమేష్ ,తన ప్రవర్తన వల్ల కూల్లూరు గ్రామస్తులు అనేక ఇబ్బందులు పాలవుతున్నారని గ్రామస్తులు ప్రజా, పరిష్కార వేదికలో కలెక్టర్ ఓ ఆనంద్‌కి ఫిర్యాదుచేశారు, అసాంఘిక కార్యక్రమాలకు పెట్టుబడులు పెడుతూ యువతను తప్పు దోవ పట్టిస్తున్నారని అక్కడ యువతకు వడ్డీల రూపంలో డబ్బులు ఇచ్చి బెట్టింగులు ఆడిస్తూ యువతను తప్పుదావ పెడుతున్నారని టీచర్ రమేష్ పై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలంటూ కలువాయి మండలం కూల్లూరు గ్రామస్తులు కలెక్టర్ నీ కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె కార్తీక్, డిఆర్ఓ ఉదయభాస్కర్ , జడ్పీ సీఈవో విద్యా రమ, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి , ద్వామా పిడి గంగా భవాని, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వరికి ఉరిగా మారిన రాళ్లపాడు ప్రాజెక్టు నిర్వహణ

అధికారులు, ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి కుడి కాలువ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
కుడి కాలువ ద్వారా నీరు విడుదల చేసి రాళ్లపాడు రైతాంగాన్ని ఆదుకోవాలి
మాజీ ఎమ్మెల్యే బుర్రా

కందుకూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త రాళ్లపాడు రైతాంగ దుస్థితి చూస్తే కడుపు తరక్కపోతుందని, ప్రాజెక్టు నిండు గర్భిణిలా నీటితో నిండి ఉన్నా కూటమి ప్రభుత్వం, రాళ్లపాడు ప్రాజెక్టు నిర్వహణ అధికారుల నిర్లక్ష్యం వలన రైతాంగం వేసిన వరి నారమళ్ళు ఎండిపోతున్న దుస్థితి కనపడుతుంది వెంటనే ఉన్నత స్థాయి అధికారులు స్పందించి రాళ్లపాడు రైతాంగం చల్లిన వరి నారు ఎండిపోకుండా పైర్లు వేసుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీరు అందించాలని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ బుర్రా మధుసూదన్‌యాదవ్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాజెక్టులో ఇప్పటికి 20 అడుగుల నీళ్లు చేరి నిండుకుండలా ఉన్నప్పటికి పొలాల్లోకి చుక్క నీరు రాని కారణంగా, నార్లు ఎండిపోతున్నాయి. పైర్లు వేసుకోవాలో లేదు అర్థం కాక విలవిల్లాడిపోతున్నామని రైతులు ఆవేదన గత వారం రోజులుగా ప్రాజెక్టు కట్టపై కళ్ళకు కనపడుతుంది కూటమి ప్రభుత్వం కళ్ళుండి కబోది లాగా రైతాంగం పట్ల వ్యవహరిస్తుందని అన్నారు. రాళ్లపాడు రైతాంగానికి ప్రభుత్వం అజమాయిషిలేని తనం శాపంగా మారిందని, ప్రాజెక్టు నిర్వహణ అధికారులు నిర్లక్ష్యం వలన సీజన్ నష్టపోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. నారుమళ్ళు ఎండిపోకుండా, పైర్లు నాటుకునేదానికి తక్షణమే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా రాళ్లపాడు రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ప్రాజెక్టు ఆయకట్టు కింద వేల ఎకరాల సాగు జరుగుతుందని, ఇంత పెద్ద ప్రాజెక్టు నిర్వహణకు అధికారులు ప్రభుత్వం చూపుతున్న సవతి ప్రేమ సరైంది కాదు, వెంటనే ఈ సమస్యను పరిష్కారం చేసి రైతాంగాన్ని ఆదుకోకపోతే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని పేర్కొన్నారు. తుఫానులు కారణంగా విస్తారంగా వర్షాలు పడి ప్రాజెక్టులోనికి నీరు చేరుతుంటే విరిగిపోయిన గేట్లను మరమ్మత్తులు చేసుకోకుండా, కాలువలను బాగు చేయకుండా నిమ్మకు నీరు ఎత్తినట్లు ఉన్నారంటే రైతాంగం పట్ల ప్రభుత్వానికి ఎటువంటి శ్రద్వాశక్తులు లేవని అర్థమవుతుందని అన్నారు. గత వారం రోజుల నుండి గేట్లు విరిగిపోయిన కారణంగా, కుడి కాలవ నుండి నీరు పారుదల లేక, రైతులు పైర్లు వేసుకోలేక అల్లాడిపోతున్న విషయం తెలిసిందే. ఈ దుస్థితికి కారణమైన అధికారులపై తగిన చర్యలకు డిమాండ్ చేస్తున్నాము. రైతాంగం పట్ల అధికారులకు పాలకవర్గాలకు చిత్తశుద్ధిలోపించింది అనేదానికి నిదర్శనం. ప్రభుత్వం వెంటనే స్పందించి గేట్లు ఎత్తటానికి, రాష్ట్రంలోని నిపుణులను రప్పించి మరమ్మత్తులు చేయించాలి అప్పటి దాకా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి కుడి కాలువ ద్వారా నీరు అందించి నారు కయ్యలు, వరిపైర్లు ఎండిపోకుండా రాళ్లపాడు రైతాంగాన్ని ఆదుకోవాలని వైఎస్సార్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ బుర్రా మధుసూదన్‌యాదవ్ ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

పార్కుల నిర్వహణలో స్వచ్ఛందంగా భాగస్వాములవ్వండి కమిషనర్

నెల్లూరు కార్పొరేషన్,డిసెంబర్ 16,ప్రభాతవార్త : నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని కార్పొరేషన్ ఖాళీ స్థలాలలో పార్కులను నిర్మించనున్నామని, వాటి నిర్వహణకై స్థానిక కమిటీలు లేదా వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బాధ్యతలు తీసుకునేలా భాగస్వామ్యం కావాలని కమిషనర్ సూర్య తేజ ఆకాంక్షించారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. కమిషనర్ సూర్యతేజ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక సమస్యలను కమాండ్ కంట్రోల్ విభాగంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ కి ఫోన్ ద్వారా తెలియజేస్తే తక్షణమే స్పందించి ఫిర్యాదును పరిష్కరించేందుకు కృషి చేస్తామని కమిషనర్ సూర్యతేజ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ అంశాలపై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం విలేకరులతో కమిషనర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారులు తమ సమస్యలను 94940 18118 నెంబరుకు వాట్సప్ ద్వారా లేదా 08612356777 08612316777 హెల్ప్ లైన్ నెంబర్లకు ఉదయం 6:00 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల లోపు తెలియజేయాలని కోరారు. అందుకున్న ఫిర్యాదులను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సంబంధిత అధికారులకు తెలియచేసి తక్షణమే సదరు సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని కమిషనర్ తెలిపారు.విభాగాల వారీగా అకౌంట్ సెక్షన్ -1, ఇంజనీరింగ్ -19, హౌసింగ్ -2, పబ్లిక్ హెల్త్ -2, టౌన్ ప్లానింగ్ -8, మొత్తం 32 ఫిర్యాదులను అందుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ నందన్, ఇంజనీరింగ్ ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, మేనేజర్ ఇనాయతుల్లా ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరింటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి యోగ పోటీలో సత్తా చాటిన విపిఆర్
స్కూల్ విద్యార్థిని అభినందనలు తెలిపిన వేమిరెడ్డి దంపతులు

నెల్లూరు రూరల్, డిసెంబర్ 16, ప్రభాతవార్త నంద్యాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి యోగ పోటీలలో విపిఆర్ స్కూల్‌కు చెందిన శివ గాయత్రి అనే విద్యార్థిని అద్భుత ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం దక్కించుకుంది. యోగ శిక్షకుల విభాగంలో విపిఆర్ స్కూల్ యోగ కోచ్ ప్రసన్న కుమార్ సైతం ద్వితీయ స్థానం కైవసం చేసుకొని సిల్వర్ మెడల్ సాధించారు. యోగ క్రీడలో రాష్ట్ర స్థాయిలో రాణించిన శివ గాయత్రి కోచ్ ప్రసన్న కుమార్ లను విపిఆర్ విద్యా సంస్థల చైర్మన్, కరస్పాండెంట్లైన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అభినందించారు. రాష్ట్ర స్థాయి యోగ పోటీలలో విపిఆర్ స్కూల్‌కు ద్వితీయ దక్కడం పై సంతోషం వ్యక్తం చేశారు. త్వరలో జార్ఖండ్ రాష్ట్రంలోని ధన్ బాద్‌లో జరిగే జాతీయ స్థాయి యోగ పోటీలలో ప్రథమ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విపిఆర్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, విద్యా సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

క్లెయిమ్ చేయని పెట్టుబడులు ఎన్ని..?
ప్రశ్నించిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

నెల్లూరు రూరల్, డిసెంబర్ 16, ప్రభాతవార్త దేశంలో 2022 - 23 చివరి నాటికి క్లెయిమ్ చేయని డివిడెండ్, బాండ్లపై వడ్డీ, ఇతర క్లెయిమ్ చేయని పెట్టుబడులు ఉన్నది వాస్తవమేనా అని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. సోమవారం లోక్‌సభలో ఈ మేరకు ఆయన పలు అంశాలను ప్రస్తావించారు. ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ (ఐఈపిఎఫ్)లో గత 5-6 సంవత్సరాలలో ఈ డబ్బు మూడు రెట్లు పెరిగిందనేది వాస్తవమేనా అని ఆరా తీశారు. ప్రభుత్వం ఈ డబ్బును సంక్షేమ కార్యక్రమాలు లేదా సిఎస్ఆర్ కార్యకలాపాల కోసం ఖర్చు చేయాలని భావిస్తోందా అని ప్రశ్నించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, రోడ్డు రవాణా, హైవేల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి హర్ష మల్హోత్రా లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఆర్థిక సంవత్సరం ఎఫ్‌వై 2022 - 23 ముగింపు నాటికి, ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ (ఐఈపిఎఫ్)తో క్లెయిమ్ చేయని డివిడెండ్, బాండ్లపై వడ్డీ, ఇతర క్లెయిమ్ చేయని పెట్టుబడులు 5714.51 కోట్లు ఉన్నాయన్నారు. ఎఫ్‌వై 2023 - 24 చివరి నాటికి ఐఈపిఎఫ్‌లో క్లెయిమ్ చేయని మొత్తం 8237.20 కోట్లు ఉన్నట్లు వివరించారు. ఇక ఎఫ్‌వై 2019 - 20లో ఐఈపిఎఫ్‌లో క్లెయిమ్ చేయని మొత్తం 4310.36 కోట్లుగా పేర్కొన్నారు. ఐఈపిఎఫ్ నుండి వచ్చే మొత్తాన్ని సంక్షేమ కార్యక్రమాలు లేదా సిఎస్ఆర్‌కార్యకలాపాలకు ఖర్చు చేయడానికి కంపెనీల చట్టం, 2013 ప్రకారం ఎటువంటి నిబంధన లేదన్నారు. ఐఈపిఎఫ్ మొత్తం కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 125(3)లో పేర్కొన్న ప్రయోజనాల కోసం ఉపయోగించబడుతుందని స్పష్టం చేశారు.

విచారణ జరిపి చట్టపరంగా న్యాయం
జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్

నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 16, ప్రభాతవార్త : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఎస్పీ జీ కృష్ణ కాంత్ ఆదేశించారు. సోమవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో మాట్లాడి వారి సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. స్థానిక ఉమేష్ చంద్ర సమావేశం మందిరంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి మొత్తం 72 ఫిర్యాదులు వచ్చినట్లు జిల్లా పోలీస్ కార్యాలయం తెలిపింది. వి.సత్రంకి చెందిన మహిళ, తన 17 సంవత్సరాల కుమార్తె గత వారం రోజుల నుండి కనిపించడం లేదని, ఆచూకీ కొనుగొని అప్పగించాలని తెలపగా, వెంటనే బృందం ఏర్పాటు చేసి, ఆచూకీ కనుగొనాలని ఎస్పీ ఆదేశించారు. సంతపేట పరిధికి చెందిన వృద్ధుని తన పెద్ద కుమారుడు వెంకట సుబ్బయ్య, ఉద్యోగరీత్యా అన్నమయ్య జిల్లాలో ఉండగా, తన తండ్రి బాగోగులు చూసుకోకుండా ఇప్పంది పెడుతున్నాడని, విచారించి న్యాయం చేయాలని కోరారు. ఏఎస్ పేట పరిధిలో, తన తల్లికి హక్కుగా వచ్చిన ఆస్తిని అదే ప్రాంతానికి చెందిన తిరుపతిరెడ్డి, మరికొంత మంది దౌర్జన్యంగా ఆక్రమించి, బెదిరిస్తున్నారని, విచారించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్.సౌజన్య, డిటిసి డిఎస్పీ గిరిధర్ రావు, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలి
నెహ్రూ యువకేంద్రం జిల్లా యువజన అధికారి

కావలి, డిసెంబర్16 ప్రభాతవార్త : ప్రతిఒక్కరూ క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలని నెహ్రూ యువకేంద్రం జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్రరెడ్డి పిలుపునిచ్చారు. కావలి జిల్లాఎ రిషత్ హైస్కూల్ క్రీడాప్రాంగణంలో నెల్లూరు నెహ్రూయువకేంద్రం, ప్రియదర్శిని మహిళా మండలి, రహీం చారిటబుల్ట్రస్ట్, వి సేవాఫౌ ండేషన్, గుడ్‌మెన్స్ చారిటబుల్ట్రస్ట్, సం యుక్త ఆధ్వర్యంలో సోమవారం బ్లాక్‌లెవల్ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావలి మున్సిపల్ కమీషనర్ శ్రావణ్‌కుమార్, మండల విద్యాశాఖ అధికారి వెంకటసుబ్బయ్యలు పాల్గొన్నారు. పురుషులకు వాలీబాల్, వందమీటర్స్ పరుగుపందెం, షార్ట్‌పూట్ నిర్వహించడం జరిగింది. స్త్రీలకు కోకో, వందమీటర్స్ రన్, షార్ట్‌పూట్ పోటీలను నిర్వహించారు. విజేతలకు ప్రశంశాపత్రాలు, మెడల్స్, మెమెంటో ట్రోఫీలను అందచేశారు. ఈ సందర్భంగా నెల్లూరు యువకేంద్రం జిల్లా యువజన అధికారి ఏ.మహేంద్రరెడ్డి మాట్లాడారు. ఆరోగ్యానికి క్రీడలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. ప్రతిఒక్కరూ రోజూ కనీసం ఒక గంట ఆడుకోవాలని తెలిపారు. క్రీడలవల్ల శారీరక ధృఢత్వంతోపాటు మానసిక ఉల్లాసం పెరుగుతుందన్నారు. అలాగే నాయకత్వ లక్షణాలు వస్తాయన్నారు. డిసెంబర్ 18వ తేదీ కందుకూరు పట్టణంలో, 21వతేదీ నెల్లూరు పట్టణంలో ఆటలపోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గెలుపొందినవారు జిల్లా స్థాయిపోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ పోటీలకు 15 నుండి 25 సంవత్సరాలలోపు నెల్లూరు జిల్లా వాసులైన ప్రతిఒక్కరూ అర్హులేనన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ హైస్కూల్ పీడీ చిరంజీవి, వివిధ విద్యా సంస్థల పీడీలు పాల్గొన్నారు.

అప్రమత్తతే సైబర్ నేరాలకు విరుగుడు

పొదలకూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త : రోజురోజుకు కొత్త మార్గాల్లో ఆర్థిక మోసగాళ్లు మాయ చేస్తున్నారని, ఆర్థిక విషయాల్లో అందరూ అప్రమత్తంగా వుండాలని పొదలకూరు సబ్ ఇన్స్పెక్టర్ ఎస్.కె. ఎం.డి. హనీఫ్ , బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచ్ మేనేజర్ గంగినేని రాజేష్ అన్నారు. సోమవారం స్థానిక విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో పొదలకూరు ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత , పొదుపు, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ వారు మాట్లాడుతూ అప్పుల విషయంలో జాగ్రత్తగా వుండాలని, గుర్తింపు పొందిన సంస్థలలో మాత్రమే అప్పులు తీసుకోవాలని సూచించారు. గతంలో లోన్ యాప్ ల బారిన పడి అధిక వడ్డీలు కట్టలేక, బ్లాక్ మెయిలింగ్ తట్టుకోలేక అనేకమంది ఆత్మహత్యలకు పాల్పడిన సంగతి గుర్తుచేశారు. ఆర్బీఐ వారి సౌజన్యంతో పొదలకూరుకి చెందిన ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ వారు బ్యాంక్ సేవలు, ఆర్థిక మోసాలపై అవగాహన కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రంమలో భాగంగా పలు రకాల బ్యాంకు పథకాలు, సేవల పై సంపూర్ణ అవగాహన కల్పిస్తూ ప్రదర్శించిన పోస్టర్లు చూపరులను ఆకొట్టుకున్నాయి. బ్యాంకు ఆఫ్ బరోడా జాయింట్ మేనేజర్ మోపూరి అశోక్ మాట్లాడుతూ పొదుపు అవసరం, సైబర్ నేరాలపై బ్యాంక్ ప్రతినిధులమంటూ అపరిచితుల నుంచి వచ్చే మేసేజ్‌లు, ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దన్నారు. ఫోన్‌కు వచ్చే ఓటీపీ, డెబిట్ కార్డుల పిన్, సీవీవీ వంటి నంబర్లు ఇతరులకు చెప్పవద్దన్నారు. అలాంటి గోప్యతా వివరాలను బ్యాంకులు అడగవని గుర్తించాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఖాతాదారులకు అందిస్తున్న ప్రత్యేక పథకాలు, సేవలను ఖాతాదారులకు వివరించారు. వ్యక్తిగత ఆర్థిక ప్రణాళికలను ఎలా తయారు చేసుకోవాలో వివరించారు. నగదు రహిత లావాదేవీలు నిర్వహించడానికి ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు. ఫిర్యాదుల వ్యవస్థను ఉపయోగించుకొని సత్వర సక్రమ ఆర్థిక సేవలను పొందాలన్నారు. బ్యాంకింగ్ అంబుడ్స్‌మెన్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రీస్ కార్యదర్శి షేక్.అహ్మద్, డిగ్రీ ,జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్స్ జీ.ఎన్.రెడ్డి, అన్నం సుబ్బారావు, అకడమిక్ ఇన్చార్జ్ కృష్ణ, రిస్పోర్స్ పర్సన్స్ టి.వెంకటేశ్వర్లు , ఎ.చంద్రశేఖర్, బ్యాంకు ఖాతాదారులు, స్థానికులు పాల్గొన్నారు.

కళాశాలలో విద్యార్థులకు బహుమతులు అందజేత

చేజర్ల డిసెంబర్ 16 ప్రభాతవార్త : చేజర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల లో శ్రీపొట్టి శ్రీరాములు ఆత్మార్పణ కార్యక్రమంలో బాగంగా విద్యార్థులకు సోమవారం బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిఫల్ పి .లక్ష్మీరెడ్డి మాట్లాడుతు పొట్టి శ్రీరాములు వారి త్యాగం మరువలేనిదని ఆయన కొనియాడారు. ఆ మహానుభావుడు త్యాగంతోనే మనకు ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచనలను అందజేయడం జరిగింది. ఈ బహుమతులను కలువాయి గ్రామానికి చెందిన రిడైర్డ్ హెడ్ మాస్టార్ కామిశెట్టి శ్రీనివాసులు డోనేట్ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

చప్టా ఏర్పాటు చేసి రెండు గ్రామాలకు రహదారి కల్పించాలి

వింజమూరు,డిసెంబర్16,ప్రభాతవార్త: వింజమూరు మండలం జనార్ధనపురం ఎస్సీ వరికుంటపాడు మండలం రామదేవులపాడు గ్రామాలకు మధ్యలోని చింతపాటి వంక పై చప్టా ఏర్పాటు చేసి రెండు గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించాలని ఎస్సీకాలనీ వాసులు , రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. రెండు గ్రామాలకు దూరం కేవలం కిలోమీటరు ఉంటుందని కానీ వర్షాకాలం వచ్చిందంటే చింతపాటి వంకలో నీరు చేరడంతో రెండు గ్రామాలమధ్య రాకపోకలు నిలిచిపోతాయని ఎస్సీ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఇరుగ్రామాల ప్రజలు వ్యవసాయ పనులకు కూడా వెళ్ళేందుకు కూడా వీలులేని పరిస్థితిఏర్పడిందని అధికారులు, ప్రజా ప్రతినిధులు పరిశీలించి ఆవాగు పై చప్టా ఏర్పాటు చేస్తే రెండు గ్రామాల ఎస్సీకాలనీవాసులతోపాటు ఆయా గ్రామాల ప్రజలకు కూడా సౌకర్యవంతంగా ఉంటుందని వారు కోరారు.

వెంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసపూజలు

వింజమూరు,డిసెంబర్16,ప్రభాతవార్త: వింజమూరులోని తిరుమలానగర్‌లో వేంచేసియున్న కలియుగదైవం వెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ధనుర్మాసాన్ని పురస్కరించుకొని పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. వేకువజామునే ఉభయకర్తలు మేకల రమణయ్య-ప్రసన్న దంపతులు ఆలయానికి ఉభయంతో చేరుకున్నారు. ఆలయ అర్చకులు తిరుమలాచార్యులు ఉభయకర్తలు తెచ్చిన పూజా సామాగ్రితో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామివారిని తులసిదళాలతో తయారుచేసిన మాలలతో అలంకరించారు. ఈసందర్భంగా తిరుమలాచారి మాట్లాడుతూ ధనుర్మాసం గోదాదేవికి ఇష్టమైనమాసమని, గోదాదేవి తిరుప్పావై స్త్రోత్రం పాటించి స్వామివారి కరుణా కటాక్షాలకు పాత్రులు కావాలన్నారు. ఉభయకర్తలు ఆలయం చుట్టూ ప్రదక్షణలు గావించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఉభయకర్తల కుటుంబ సభ్యులు వెంకట్ హేమంత్ యాదవ్, వెంకట్‌నిఖిల్ ఆర్య యాదవ్, ఆలయ ధర్మకర్త కాసా రాఘవరెడ్డి , భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు

వింజమూరు,డిసెంబర్16,ప్రభాతవార్త: వింజమూరు లోని అశోక్‌నగర్ సమీపంలోని చార్లెస్ గిరిజన కాలనీ లోని చర్చినందు మినీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడులకు రిటైర్డ్ డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ మాశిలామణి ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ముందుగా పాస్టర్ ఏసుదాసు చర్చిలో ప్రార్థనలు నిర్వహించారు. ముందుగా కేక్‌ను కట్‌చేసి పంచిపెట్టారు. క్రిస్మస్‌ను పురస్కరించుకొని మాశిలామణి 30మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు తన జీవితాన్ని పాపులను సన్మార్గంలో నడిపించేందుకు త్యాగం చేశారని అందుచేత ఆయన భూలోకంలో ప్రభువుగా ఉన్నారన్నారు.ఏసుప్రభువు మన అందరి పాపాలను ప్రక్షాళన చేసేందుకు ఉద్భవించాడన్నారు. ఈనెల 25న క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం మాశిలామణిని చర్చిపాస్టర్లు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

వైద్యశాఖలో ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలి

నెల్లూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త-వైద్యం : వైద్య ఆరోగ్య శాఖలో ఆత్మకూరు జిల్లా ఆసుపత్రిలోని డైస్ సెంటర్ నందు ఖాళీగా ఉన్న ఆడియాలజిస్టు కమ్ స్పీచ్ థెరపిస్టు 1, డెంటల్ టెక్నీషియన్ 1 పోస్టులను భర్తీ చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని డీఎంహెచ్ఓ డాక్టర్ మల్లి పెంచలయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలను ఎస్పీఎస్ నెల్లూరు:ఏపీ.జీవోవీ.ఇన్/నోటీసు/రిక్రూట్‌మెంట్ అనే వెబ్‌సైట్ నందు పొందుపరిచామన్నారు. అర్హులైన అభ్యర్థులు తమ సర్టిఫికేట్లు జతపరిచి ఈనెల 19లోపు నెల్లూరు పెద్దాసుపత్రి ఆవరణంలోని డైస్ సెంటర్లో ఉదయం 9గంటల నుంచి సాయంకాలం 4గంటల లోపు అందజేయాలని కోరారు.

మండలంలోని ప్రాథమికోన్నత, జిల్లా ఉన్నత, ప్రభుత్వ ఉన్నత, ఏపీ ఆర్ఎస్ గండిపాలెం పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ముఖ్య సూచన

ఉదయగిరి, డిసెంబర్ 16, ప్రభాతవార్త : స్వీయ మదింపు పరీక్షలు ఎస్ఏ 1 పరీక్షల క్వశ్చన్ పేపర్స్ లీకేజ్ అగుట, యూట్యూబ్ నందు సర్కులేట్ కావడం వలన సోమ వారం విద్యాశాఖ కమీషనర్ ఆర్జేడి మండల విద్యాశాఖాధికారులకు వీడియో కాన్ఫరెన్స్ పెట్టి 6 నుండి 10 తరగతుల సైన్స్, సోషల్ క్వశ్చన్ పేపర్స్ పోలీసు స్టేషన్ నందు పెట్టి పరీక్షకు గంట ముందుగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు లేదా ఉపాధ్యాయులు పోలీసు స్టేషన్‌కు వచ్చి పేపర్స్ తీసుకుని వెళ్లే విధంగా ప్రధానోపాధ్యాయులకు ఇన్స్ట్రక్షన్స్ ఇవ్వమన్నారు. అందువలన ప్రధానోపాధ్యాయులు ఉదయం పరీక్షలకు గంట ముందుగా, మధ్యాహ్నం పరీక్షకు మధ్యాహ్నం గంట ముందుగా ఉదయగిరి పోలీసు స్టేషన్ వచ్చి ఎస్ఏ1 క్వశ్చన్ పేపర్స్ తీసుకువెళ్లాల్సిందిగా ఉదయగిరి మండల విద్యాశాఖాధికారి-2 తెలిపారు.

వలస కార్మికుడు మరణంపై విచారణ జరపాలి

ఉలవపాడు, డిసెంబర్ 16, ప్రభాతవార్త : ఉలవపాడు మండలం కరేడు పంచాయతీ పరిధిలో గల సంధ్య హాచరీలో కరెంటు షాక్‌కు గురై శ్రీకాకుళం జిల్లా ఒత్తిలి గ్రామానికి చెందిన కొంపల శ్రీనివాసరావు(45) అనే ఒక వలస కార్మికుడు సోమవారం మృతి చెందాడు. ఆ కార్మికుడు మరణం యాజమాన్యం నిర్లక్ష్యం వలనే జరిగింది. కార్మికుడు మరణంపై విచారణ జరిపి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆ కార్మికుడు కుటుంబాన్ని ఆదుకోవాలని ఐఎఫ్‌టీయు రాష్ట్ర కార్యదర్శి ఆర్.మోహన్ ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. గతంలో కూడా మంజునాథ్ హాచరీ నందు ఒడిస్సా నుంచి వచ్చిన ఒక వలస కార్యికుడు అనుమానస్పద స్థితిలో మరణించారు. అప్పుడు గుట్టు చప్పుడు కాకుండా ఆ వలస కార్మికుడు శవాన్ని హడావుడిగా హాచరీ యాజమాన్యం తరలించింది. ప్రస్తుతం కూడా కార్మికుడు మరణాన్ని బయటకి పొక్కకుండా మాఫీ చేసుకునే ప్రయత్నాలు చేసినా సాధ్యం కాలేదని, తప్పనిసరి పరిస్థితుల్లో ఉలవపాడు గవర్నమెంట్ హాస్పిటల్‌కి శ్రీనివాసరావును తరలించారు. అప్పటికే శ్రీనివాసరావు మరణించినట్లు డ్యూటీ డాక్టర్ పరీక్షించి నిర్ధారణ చేశారు. అందువలన ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని అలాగాయపాలెం కరేడు ప్రాంతం సముద్ర తీరంలో గల హాచరీలలో జరిగే వలస కార్మికుల మరణాలపై విచారణ జరిపి ఆయా యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని, మృతి చెందిన కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలని, పని ప్రదేశాలలో కార్మికులకు రక్షణ కల్పించాలని, లేని యెడల కార్మికులు ఉద్యమించాల్సి వస్తుందని మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సంగంలో మేకపాటి పరామర్శలు

సంగం డిసెంబర్ 16 ప్రభాతవార్త : సంగంలో వైసిపి యువజన విభాగం అధ్యక్షులు ఊటుకూరు జనార్దన్‌రెడ్డి తల్లి ఊటుకూరు సుబ్బమ్మ ఇటీవల కాలం చేశారు. విషయం తెలుకున్న ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సంగంలో జనార్దన్‌రెడ్డి ఇంటికి వచ్చి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. అలాగే వైసిపి నాయకులు దుగ్గి అనీల్ తండ్రి దుగ్గి ప్రకాష్‌రావు ఇటీవల మృతి చెంద దంతో వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈకార్యక్రమంలో వైసిపి మండల పార్టీ అధ్యక్షులు పులగం శంకర్‌రెడ్డి, కంఠాబత్తిన రఘునాదరెడ్డి, కరకంబాకం శంకరయ్య, జెండాదిబ్బ ఉపసర్పంచ్ గుర్రం నరేష్ పలువురు వైసిపి నాయకులున్నారు.

డిగ్రీ పరీక్షల్లో ముగ్గురు విద్యార్థులు డిబార్

వెంకటాచలం,డిసెంబర్ 16,ప్రభాతవార్త: విక్రమసింహపురి పరిధిలోని అనుభంద కళాశాలలో జరుగుతున్న డిగ్రీ పరీక్షల్లో ముగ్గురు విద్యార్థులు డిబార్ అయ్యారు.మొత్తం పరీక్షలకు 4574 మంది విద్యార్థులకు గాను 4213 మంది విద్యార్థులు హాజరు కాగా 361 మంది విద్యార్థులు గైర్హాజర్ అయ్యారు.ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఒక విద్యార్థి,ఎస్ ఎస్ డిగ్రీ కళాశాల వెంకటగిరి ఒక విద్యార్థి,వివేకనంద డిగ్రీ కాలేజీలో ఒక విద్యార్థి డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రన అధికారిని ఆర్.మధుమతి తెలిపారు.

బ్యాంకులలో మరుగుదొడ్లు ఏర్పాటు చేయండి

బిట్రగుంట డిసెంబర్ 16 ప్రభాతవార్త: మండలకేంద్రమైన బోగోలులోని వాణిజ్య బ్యాంకు లలో మరుగుదొడ్లు లేక వినియోగదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అందులో షుగర్ పేషెంట్లు ముసలివాళ్లు,వికలాంగులు, మహిళలు చాలా ఇబ్బంది పడుతున్నారు. పెట్రోల్ బంకుల్లో అలా వచ్చే పెట్రోల్ డీజిల్ పట్టించుకున్న వాళ్లకి బాత్రూరూం ఉన్నాయి బ్యాంకులో గంటల తరబడి వేచి ఉన్న వినియోగదారులుకు సౌకర్యాలు లేవని అంటున్నారు. అధికారుల స్పందించి బ్యాంకులో బాత్రూరూం ఏర్పాట్లు చేయించలాగా చర్య తీసుకోవాల్సిందిగావినియోగదారులు కోరుచున్నారు.

అరవపాలెంలో సిమెంటు రోడ్డు నిర్మాణం ప్రారంభం

బిట్రగుంట డిసెంబర్ 16 ప్రభాతవార్త: బోగోలు మేజర్ పంచాయతీలోని అరవపాలెంలో సోమవారం జాతీయ గ్రామీణ అభివృద్ధి పథకం కింద నాలుగు లక్షల రూపాయలతో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను మాజీ ఎంపీటీసీ చిలకపాటి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఇటీవల గ్రామ సభలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద మంజూరైన రోడ్లను దశలవారీగా ప్రారంభిస్తున్న విషయం తెలిసిందే. మండల టిడిపి అధ్యక్షుడు మాలెపాటి నాగేశ్వరరావు పార్టీ నేతలు గరిపినేని నాగరాజు, భోగిరి ప్రభాకర్ రావు, అర్పుతారాజ్ తదితరులు పాల్గొన్నారు.

రాపూరులో భక్తి శ్రద్ధలతో ఆరుద్రా నక్షత్ర అభిషేకాలు

రాపూరు,డిసెంబరు16ప్రభాతవార్త : మార్గశిర మాసంలో వచ్చే ఆరుద్ర నక్షత్రం సందర్భంగా సోమవారం రాపూరు శివాలయంలో పెద్ద ఎత్తున అభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుండే పెద్ద ఎత్తున భక్తులు శివాలయానికి చేరుకోని శ్రీ రామనాధేశ్వర స్వామినిదర్శి ంచుకోని స్వామి వారికి గంగాజాళం, పాలు,పెరుగు, నెయ్యి, తేనే ,పంచదార, బిళ్వదళలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూలాంగి సేవ నిర్వహించి పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి అభిషేకాలు తిలకిం చి,స్వామి వారి తీర్థ ,ప్రసాదాలు స్వీకరిం చారు. ఆలయ ప్రధానార్చకులు కారంచేటి రామనాధేశ్వర శర్మ ఆధ్వర్యంలో స్వామి వారికి అభిషేకాలు,అలంకారా లు,పూజలు నిర్వహించారు.

ఎంపీ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

కొడవలూరు (విడవలూరు), డిసెంబర్ 16, ప్రభాతవార్త : నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలను టీసీలు 9మైలు నీటిపారుదల పార్లపల్లి డైరెక్టర్లు నక్క రమణయ్య, గంగాధర్ రావు ముంగమూరు శ్రీ హరి రెడ్డి జీవిశేఖర్ రెడ్డి ప్రోత్సాహంతో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోవూరు వెంకీ, మోర సుశాంత్ పాల్గొన్నారు.

ఉదయగిరిలో రేపటి నుండి శిక్షణ

ఉదయగిరి, డిసెంబర్ 16, ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఉదయగిరి ఎంపీడీఓ కార్యాలయంలోని స్థానిక శ్రీ శక్తి భవనంలో మంగళవారం బుధవారాలలో సచివాలయ సిబ్బందికి, సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీఓ అప్పాజీ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాలలో మౌలిక వసతులు కల్పించేందుకు 9 అంశాలపై శిక్షణ ఇస్తారన్నారు. ప్రధానంగా పారిశుధ్యం మెరుగుపై దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. శిక్షణకు తప్పనిసరిగా అందరూ రావాలని ఎంపీడీఓ కోరారు.

అమరజీవి వర్ధింతి సందర్భంగా ప్రతిభ పోటీలు

వెంకటాచలం,డిసెంబర్ 16, ప్రభాత వార్త : విక్రమసింహపురి విశ్వవిద్యా లయంలో ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్య ంలో అమరజీవి పొట్టి శ్రీ రాము లు వర్ధంతి సందర్భంగా ప్రతిభ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా విశ్వ విద్యాల య ఉప కులపతి ఆచార్య ఎస్. విజయ్‌భాస్కర్ రావ్ పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీ రాములు దేశం కోసం,రాష్ట్రం కోసం,శ్రమించారని ఆయనను ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన,విత్యత్వం వివిద రకాల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ఉప కులపతి ఆచార్య ఈ భాస్కర్రావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ సునిత ప్రిన్సిపాల్ ఆచార్య సి హెచ్ విజయ ఎన్.ఎస్.ఎస్ సమన్వయకర్త ఉదయ శంఖర్ అల్లం,పి ఆర్వో నీల మణికంఠ,మేరి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజు రోడ్డెక్కిన రైతులు

- నీటిని విడుదల చేయాలని ప్రాజెక్టు వద్ద ధర్నా

- ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరిక

లింగసముద్రం, డిసెంబర్ 16, ప్రభాతవార్త రాళ్లపాడు ప్రాజెక్టు కుడి కాలువ నుండి నీటిని విడుదల చేయాలంటూ ఆయకట్టు రైతులు మరో మారు ఆందోళనకు దిగారు. సోమవారం కాలువ తూము దగ్గర చిన్నపవని నుండి వచ్చిన రైతులతో పాటు మరికొందరు రోడ్డుకు అడ్డంగా కూర్చుని ధర్నా చేశారు. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. తూము విరిగిపడి 12 రోజులు గడుస్తున్నా సమస్యను పరిష్కరించి కాలువకు నీటిని విడుదల చేయకపోవడంపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. వరి నార్లు ముదిరి పోతున్నాయని, నీటిని విడుదల చేయడంలో అధికారులు ప్రదర్శించిన అలసత్వమే రైతుల పాలిట శాపంగా మారిందని రైతులు చెబుతున్నారు. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని రాళ్లపాడు ప్రాజెక్టు కుడి కాలువకు నీటిని విడుదల చేయాలని కోరుతున్నారు. ప్రతి రోజు అధికారులు మరమ్మత్తులు చేసున్నారు తప్ప ఎలాంటి పరిష్కారం చూపడం లేదని దీంతో రైతులు పొలాలను సిద్ధం చేసుకుని నీటి కోసం ప్రాజెక్టు వైపు ఆశగా ఎదురు చూస్తున్నా రంటూ ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. ఏదో ఒక విధంగా కాలువకు నీటిని విడుదల చేసి రైతులని ఆదుకోకపోతే ఆర్థికంగా రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని వారు అధికారులను వేడుకున్నారు. తూము మరమ్మత్తు పనులను పరిశీలించేందుకు వచ్చిన ఎస్ఈ వరలక్ష్మీ రైతులకు సమాధానం చెప్పాలని, తక్షణమే తమకు న్యాయం చేయాలని ఆమె ముందు డిమాండ్ చేశారు. వీటిని విడుదల చేయకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని రైతులు హెచ్చరించారు. అధికారులు నిర్లక్ష్యం వల్లనే ఈ రోజు ఆయకట్టు రైతులకు ఈ దుస్థితి ఏర్పడిందని రైతులు ఆగ్రహం చెందుతున్నారు. కాలువ నుండి అరకొరగా వెళ్తున్న నీటిని ఇసుక పాలెం గ్రామం వద్ద రైతులు నీటిని కిందికి పోనీయకుండా అడుకుంటున్నారని రైతులు చెబుతున్నారు. ఆ నీటిని వారి పొలాలకు మళ్లించుకుని సాగు చేసుకుంటున్నారు. రాళ్లపాడు ప్రాజెక్టు రైతులకు సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం: గత ఐదు సంవత్సరాల కాలం నుండి వరి సాగు కోసం ఎదురు చూస్తున్న రాళ్లపాడు రైతాంగ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కందుకూరు నియోజకవర్గ అభివృద్ధి మండలి చైర్మన్, మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ దివి శివరాం సోమవారం డిమాండ్ చేశారు. రాళ్లపాడు ప్రాజెక్టు వద్ద ఆందోళన నిర్వహిస్తున్న రైతాంగంతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న అభివృద్ధి మండలి చైర్మన్ డాక్టర్ శివరాం మాట్లాడుతూ రిజర్వాయర్ మెయింటెనెన్స్ విషయంలో అధికారుల అలసత్వం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు నిర్వహణ పట్ల ముందు జాగ్రత్త, దూర దృష్టి లేని కారణంగానే నేడు రాళ్లపాడు ప్రాజెక్టు పరిధిలోని 25 వేల ఎకరాలలో రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొనడం జరుగుతుందని ఆయన అన్నారు. తూము గోడ పగలగొట్టి నీటిని విడుదల చేసిన అధికారులుః ప్రాజెక్టు కుడి కాలువ తూము గేటును తీసేందుకు అధికారులు చేసిన ప్రయత్నాలు విఫలం కావడంతో 12 రోజుల తర్వాత తూము లోపల గోడను పగలగొట్టి నీటిని సోమవారంసాయంత్రం కాలువకు విడుదల చేశారు. ఉదయం నుండి తూము లోపల ఉన్న గోడను క్రషర్‌తో పగలగొట్టడం ప్రారంభించారు. తూము గేటు విరిగి పది రోజులు గడుస్తున్నా ఎలాంటి పురోగతి లేకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు దిగారు. ప్రాజెక్టు వద్ద ధర్నాకు దిగడం తో పాటు రైతుల నుండి వస్తున్న ఆందోళనతో కాలువకు నీటిని విడుదల చేయాలని నిర్ణయించు కుని ఉన్నతాధికారులతో ప్రాజెక్టు అధికారులు సంప్రదింపులు జరిపారు. తూము లోపల గేటును పగలగొట్టేందుకు ఉన్నతాదికారుల నుండి అనుమతులు వచ్చిన వెంటనే పని ప్రారంభించారు. దీంతో ప్రస్తుతం కుడి కాలువకు 80 నుండి 100 క్యూసెక్కులు నీరు పోతుందని అధికారులు చెప్పారు. త్వరలోనే గేటుసమస్యను కూడాపరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు.ఉదయం నుండి ఎస్ఈ వరలక్ష్మీ ప్రాజెక్టు దగ్గరే ఉండి కాలువకు నీటిని విడుదల చేసేలాచూస్తున్నా పను లను పర్యవేక్షించారు. కాలువకు నీటిని విడ

కొత్తసత్రం పాఠశాలనందు జూడో ఎంపికలు

కావలిరూరల్,డిసెంబర్16ప్రభాతవార్త: కావలి రూరల్ మండలం కొత్తసత్రం ఉన్నత పాఠశాలనందు నెల్లూరుజిల్లా జూడో సంఘం ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లాస్థాయి జూడో ఎంపికలు సోమ వారం జరిగాయి. ఈ ఎంపికలకు 80మంది విద్యార్థులకుపైగా హాజరైనట్లు జూడో జిల్లా అడహక్ అధ్యక్షులు జి.మురళి తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఇక్కడ ఎంపికైన బాల,బాలికలు డిసెం బర్ 21, 22వ తేదీల్లో విజయవాడలో జరుగు జూడో రాష్ట్రస్థాయిపోటీల్లో పాల్గొంటారని తెలియచేశారు. ఇక్కడ ఎంపికైన విద్యార్థులు పుట్టినతేదీ ధృవీకరణపత్రం తీసుకుని హాజరుకావాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, జూడో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

నేడు పెన్షనర్ల సంఘం సర్వసభ్య సమావేశం

కావలిరూరల్, డిసెంబర్16 ప్రభాతవార్త : కావలితాలూకా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లసంఘం సర్వసభ్య సమావేశం ,ఆల్ఇండియా పెన్షనర్స్ డే కార్యక్రమాలు నేడు ఉదయం 9 గంటలకు కావలి ఫైర్‌స్టేషన్ రోడ్డులోని కావలి తాలూకా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల కార్యాలయంనందు జెండావందనం కార్యక్రమంతో ప్రారంభించడం జరుగుతుందని కావలితాలూకా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు ఆకుల రమణయ్య, కార్యదర్శి ఆదిశేషులు సోమవారం తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నివేదిక, ఆర్థిక నివేదిక తదితరాలు ఆమోదంతోపాటు క్రీడాపోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని తెలియచేశారు. 75 సంవత్సరాలు వయసునిండిన పెన్షనర్లను సన్మానించడం జరుగుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, కావలి రెవిన్యూ డివిజనల్ అధికారి వంశీకృష్ణ, సబ్‌డివిజనల్ పోలీస్అధికారి శ్రీధర్, అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ విచ్చేయుదురని తెలియచేశారు. ఈ కార్యక్రమానికి పెన్షనర్లు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

హరిహరసుతుడు అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు

వరికుంటపాడు,డిసెంబర్ 16,ప్రభాతవార్త : హరిహరసుతుడు శ్రీ అయ్యప్ప స్వామి అయ్యప్ప మాలధారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని గొల్లపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమములో వేదపండితుడు కార్తిక్ స్వామి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ పడిపూజలో భాగంగా అయ్యప్ప స్వామికి నిర్వహించే అభిషేకాలకు 45,500 రూ'పాయలతో మద్దిపాటి రమేష్ ,శానాపల్లి నరేంద్ర,గొల్లపల్లి వెంకటేశ్వర్లు లు వేలం పాడి అభిషేక ప్రియుడు అయిన శ్రీ అయ్యప్ప స్వామి వివిధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు.అయ్యప్పనామ స్పరణతో మారుమోగింది.అనంతరం సోమవారం అయ్యప్పమాలధారులు ఇరుముడిని కట్టించుకొని శబరి యాత్రకు బయలుదేరారు.భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని అయ్యప్ప స్వాములుచేపట్టారు.ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు చుట్టు ప్రక్కల గ్రామాల భక్తులు తరలివచ్చి అయ్యప్ప స్వామి పూజలో భాగస్వాములు అయ్యారు.

జీజీహెచ్ అభివృద్ధి కమిటీ కోఆర్డినేటర్‌కు అభినందనలు తెలిపిన బీజేపీ నేతలు

నెల్లూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త-వైద్యం : నెల్లూరు నగరంలోని దర్గామిట్టలో ఉన్న ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి జీజీహెచ్ అభివృద్ధి కమిటీ కోఆర్డినేటర్ మడపర్తి శ్రీనివాసులు గౌడ్‌ను బీజేపీ ఓబీసీ మోర్చా కోస్తాంధ్ర జోనల్ ఇన్‌ఛార్జీ ముక్కు రాధాకృష్ణ గౌడ్ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోసూరు బాలయ్య గౌడ్ ఓబీసీ మోర్చా నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తిరకాల శివా గౌడ్ తదితరులు ఆయన ఛాంబర్లో కలిసి శాలువాలు, పుష్పగుచ్చాలు స్వీట్స్‌తో ఆయనను అభినందించారు. అనంతరం ఆయనతో మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండి హాస్పిటల్‌కి వచ్చే పేషెంట్స్‌కు పేద ధనిక నలుమూలల నుండి హాస్పిటల్‌కి వచ్చే పేషెంట్స్‌కు పేద ధనిక తారతమ్యాలు లేకుండా వైద్యం అందించాలని కార్పొరేట్ హాస్పిటల్స్‌కు ధీటుగా వైద్య పరికరాలు, ఆపరేషన్ థియేటర్లు, మందులు, వివిధ వ్యాధి నిర్ధారణ పరికరాలతో పాటు శాస్త్ర, సాంకేతికతను కల్పించాలని అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలను, వసతులను కల్పించాలని నెల్లూరు జీజీహెచ్‌కు మంచి పేరు ప్రతిష్ఠలు తేవడంతో పాటు ఆయన కూడా మంచి పేరు గుర్తింపు పొందాలని వారు కోరారు. అలాగే కోఆర్డినేటర్ మడపర్తి శ్రీనివాసులు గౌడ్ స్పందిస్తూ తాను కూడా చిన్నతనం నుండి గ్రామీణ ప్రాంతంలో పుట్టి పెరిగానని ప్రజల ఆరోగ్య అవసరాలు ఎలా ఉంటాయో తనకు భాగా అవగాహన ఉందని జిల్లా ప్రజలను ఆరోగ్యంగా ఉంచడమే తన లక్ష్యమని గత అభివృద్ధి కమిటీలో కూడా తాను మెంబర్‌గా పని చేశానని దాని వల్ల తనకు ప్రస్తుతం పని చేయడం చాలా సులభతరంగా ఉందని, పెద్దలు, అధికారులు, కమిటీ మెంబర్ల సహాయ సహకారాలతో జీజీహెచ్‌ను అన్ని విధాల అభివృద్ధి చేసి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపడమే తన లక్ష్యమని తన ఆకాంక్షను తెలిపారు.

ఆదరణ కేంద్రంకి నిత్యావసర వస్తువుల వితరణ

బిట్రగుంట డిసెంబర్ 16 ప్రభాతవార్త: బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఆదరణ కేంద్రా నికి సోమవారంకావలి కి చెందిన కాండ్ర సతీష్ నాయుడు 20 వేల రూపాయల విలువ చేసే నిత్యావసర వస్తువులు వితరణ గా అంద చేశారు. గత మూడుసంవత్సరాల నుండి ఇచ్చిన హామీ ప్రకారం క్రమం తప్పకుండా నిత్యావసర వస్తువులు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా , ఆదరణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కె సింహాద్రి రావు మాట్లాడుతూ సతీష్ నాయుడు అందిస్తున్న సహాయం ప్రశంసనీయమని, ప్రతినెలా 1వ తేది మేము అడుగకుండానే సహాయం చేసే వ్యక్తి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు, సతీష్ నాయుడు ఆదరణ కేంద్రంలో మంచినీటిసదుపాయం కల్పించి శాస్వత దాత గా ఆదుకుంటున్నందుకు ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్య క్రమంలో సతీష్ నాయుడు అనుచరులు,ఆదరణ కేంద్ర డైరక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు, భవాని తదితరులు పాల్గొన్నారు.

ఆటపాటలతో సందడిచేసిన విశ్వోదయ విద్యార్థులు

కావలిరూరల్, డిసెంబర్16 ప్రభాతవార్త : కావలి విశ్వోదయ విద్యాసంస్థల్లో చదువుకుంటున్న విద్యార్థులు ఆటపాటలతో సందడిచేయడం జరిగింది. కావలి జవహర్‌భారతి డిగ్రీకళాశాల వద్ద గల ఎంఎం హాల్‌నందు విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, లక్ష్మి దంపతుల పర్యవేక్షణలో ఫైరింగ్ కార్యక్రమం అత్యంత అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని గత 15 సంవత్సరాలుగా విశ్వోదయ యాజమాన్యం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో క్రీడల్లో గెలుపొందినవారు యన్‌సిసి, యన్‌యస్‌యస్, క్రీడాకారులకు సంబంధించిన 250 మంది విద్యార్థులు ఆటపాటలతో, నృత్యాలతో అలరించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతమంతా సందడివాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో సెల్ఫ్‌ఫైనాన్స్ కోర్సుల డైరక్టర్ ఆర్.మాల్యాద్రి, జవహర్‌భారతి డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరక్టర్ డాక్టర్ ప్రసాదరెడ్డి మరియు ఫిజికల్ డైరక్టర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంకమ్మమల్లెంకొండేశ్వర స్వామి వార్షిక ఉత్సవాలు

మర్రిపాడు,డిసెంబర్16,ప్రభాతవార్త: మండలంలోని చుంచులూరు గ్రామంలో శ్రీ అంకమ్మ మల్లెంకొండేశ్వరస్వామి దేవస్థానం నిర్మించి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వార్షిక ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నవగ్రహ పూజ, గణపతి హోమం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం పొంగళ్ళ కార్యక్రమం, సామూహిక విందు భోజన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈకార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొఇన అంకమ్మ, మల్లెంకొండేశ్వరస్వామి లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కోరెం మల్లిఖార్జున, సాంబయ్య, కొండలరావ్, ఇంద్ర, మధు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేటి పెయ్యదూడలే.. రేపటి పాడి పశువులు

కోవూరు, డిసెంబరు 16 ప్రభాతవార్త : జిల్లా పశు గణాభివృద్ధి సంఘం రాష్ట్రీయ గోకుల్ మిషన్ సౌన్యంతో ఆంధ్రప్రదేశ్ పశు గణాభివృద్ధి సంస్థ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ ఎం. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సోమవారం కోవూరు మండలం వేగూరు పశు వైద్యశాల కేంద్రంలో ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని పశు సంవర్ధక శాఖ అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎన్. నాగమణి మాట్లాడుతూ పాడి రైతులు పశు పోషణ, పాడి పరిశ్రమపై మరింత అవగాహన చేసుకోవాలన్నారు. ముఖ్యంగా పశు పోషణలో మేలైనప యాజమాన్య పద్ధతులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డిప్యూటీ డైరెక్టర్ వీపీసీ డాక్టర్ సోమయ్య మాట్లాడుతూ రైతులు మేలుజాతి పశువుల అభివృద్ధికి లింగ నిర్ధారిత వీర్యం ద్వారా కృత్రిమ గర్భధారణ చేసి పెయ్యదూడల ఉత్పత్తి పథకం అమలు చేయుటకు జిల్లాకు 20 వేల పశువులు లక్ష్యంగా చేపట్టడం జరిగిందన్నారు. పెయ్యదూడల ఉత్పత్తికి గానూ ఒక్కొ పశువుకు 1350 రూపాయలు.. రెండు లింగ నిర్ధారిత వీర్య నాళికలు తయారు చేసి అందులో ప్రభుత్వం 850 రూపయాలు సబ్సిడీ ఇస్తుందన్నారు. కేవలం రైతు 500 రూపాయలు చెల్లిస్తే సరిపోతుందన్నారు. ఒకవేళ లింగ నిర్ధారిత వీర్య నాళికల ద్వారా పెయ్యదూడలు పుట్టకపోతే రైతు చెల్లించిన 500 రూపయాలు తిరిగి వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఎండ్రియో ట్రాన్స్‌ఫర్ టెక్నాలజీపై పాడి రైతులు అవగాహన చేసుకోవాలన్నారు. ఒక పశువు ఎదకు వచ్చినప్పుడు అండాశయం నుంచి ఒకే అండం విడుదల అవుతుందని, ఆ సమయంలో ఆబోతుచే దాటించినప్పుడు కృత్రిమ గర్భోత్పత్తి ద్వారా వీర్యదానం చేయించినప్పుడు చూలు కట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా జిల్లాలో కృత్రిమ గర్భధారణ అందుబాటులో లేని రైతులకు ముర్రా జాతి, ఒంగోలు జాతి, ఒక సంవత్సరం వయస్సు గల దూడలను 20 వేల రూపాయలకు ఉచితంగా చింతలదేవి ఫారం నుంచి అందజేయడం జరుగుతు ందన్నారు. ఇటువంటి మంచి అవకాశాన్ని పాడి రైతులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో డీఎల్‌డీఏ ఎగ్జిక్యూటివ్ అధికారి డాక్టర్ శ్రీనివాసులు అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ మౌర్య, డాక్టర్ వసంత రాయలు, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అమరావతి, టీడీపీ సీనియర్ నాయకులు సుబ్బానాయుడు, కరేటి శ్రీనివాసులు, డాక్టర్ షరీఫ్, డాక్టర్ సురేష్, డాక్టర్ నాగేంద్ర, డాక్టర్ ప్రీతి సాల్మన్, డాక్టర్ వాణి శంకర్, డాక్టర్ షబానా,పారా సిబ్బంది, పశు సహాయకులు ఉన్నారు.

నేడు డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్ష ఎన్నికలు

కోవూరు, డిసెంబరు 16 ప్రభాతవార్త :కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళ వారం ఉదయం 9 గంటలకు సదరన్ చానెల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్ష ఎన్నిక నిర్వహించడం జరుగు తుందని ఇరిగేషన్ ఏఈ శ్రీనివాసులు తెలిపారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని కోవూరు, విడవలూరు, కొడవలూరు, బుచ్చి మండలాల్లో శనివారం జరిగిన సాగునీటి సంఘం ఎన్నికల్లో అధ్యక్షులుగా ఎన్నికైన వారు సంబంధిత ధృవీకరణ పత్రంతో ఈ ఎన్నికలకు హాజరు కావాలన్నారు. ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నిక నిర్వహించడం జరుగుతుంది. దీనికి సంబంధించి ఎన్నికల అధికారిగా జిల్లా ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ వ్యవహరిస్తారు.

వైభవంగా మార్గశిర ఆరుద్ర అభిషేకం

కోవూరు, డిసెంబరు 16 ప్రభాతవార్త : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో మార్గశిర మాస సోమవారం ఆరుద్ర నక్షత్రం పర్వదినం సందర్భంగా ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వ నాధం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో రుద్రా భిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ అభిషేక కార్యక్రమానికి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఐసీడీఎస్ కార్యాలయానికి చేరుకున్న పరికరాలు

కోవూరు, డిసెంబరు 16 ప్రభాతవార్త : కోవూరులోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయానికి సోమవారం 90 అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించి చిన్నారులకు బరువు తూచే మిషన్లు, ఎత్తు తూచే మిషన్లు కార్యాలయానికి చేరుకున్నాయి. వీటిని సంబంధిత అంగన్‌వాడీ కేంద్రాలకు వెంటనే పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో జ్యోతి తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని కార్యకర్తలు ప్రతి నెల 10వ తేది లోగా ప్రతి చిన్నారి యొక్క బరువు, ఎత్తు తూచి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

కృత్రిమ గర్భధారణ శిబిరం విజయవంతం

కోవూరు, డిసెంబరు 16 ప్రభాతవార్త : కోవూరు మండలం వేగూరు గ్రామంలోని పశు వైద్యశాలలో సోమవారం జిల్లా పశుగణాభివృద్ధి సంఘం రాష్ట్రీయ గోకుల్ మిషన్ సౌజన్యంతో నిర్వహించిన ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం పూర్తిస్థాయిలో విజయవంతం అయింది. ఈ సందర్భంగా పశు వైద్యాధికారులు 73 పశువులను పరీక్షించి పాడి రైతులకు మేలుజాతి పశుగ్రాసాల అబివృద్ధిపై అవగాహన కల్పించారు. ప్రతి రైతు ఈ పశుగ్రాసాల కొరకు తన భూమిలో పెంచే విధంగా చేసుకోవాలని డీఎల్‌డీఏ ఎగ్జిక్యూటివ్ అధికారి డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అమరావతి చేతుల మీదుగా 20 వేలు విలువ చేసే మినరల్ మిర్చర్, గర్భకోశ వ్యాధి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లేగదూడలకు, గొర్రెలకు ఏలికపాముల మందును తాగించే ఏర్పాటు చేశారు. పశుగ్రాస విత్తనాలను 75 శాతం సబ్సిడీతో అందజేస్తున్నామని, ఈ అవకాశాన్ని పాడి రైతులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం. నాగమణి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు సుబ్బానాయుడు, కరేటి శ్రీనివాసులు, డాక్టర్ షరీఫ్, డాక్టర్ సురేష్, డాక్టర్ నాగేంద్ర, డాక్టర్ ప్రీతి సాల్మన్, డాక్టర్ వాణి శంకర్, డాక్టర్ షబానా, పేరా సిబ్బంది, పశు సహాయకులు ఉన్నారు.

పాఠశాలల్లో తనిఖీలు విస్తృతం

కోవూరు, డిసెంబరు 16 ప్రభాతవార్త : జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో సంబంధిత విద్యాశాఖ తనిఖీలను విస్తృతం చేసేలా ప్రణాళికలు రూపొందించింది. ఈ తనిఖీల్లో మండల ప్రాథమిక విద్యావనరుల కేంద్రంలో పనిచేస్తున్న సీఆర్ఎంటీలు ప్రముఖ భూమిక పోషించేందుకు రంగం సిద్ధం చేశారు. ప్రతి సీఆర్ఎంటీ వారి వారి పరిధిలో ఉన్న ఐదు పాఠశాలలను ప్రతి రోజూ తనిఖీ చేసి దానికి సంబంధించిన పూర్తి వివరాలను ఆన్‌లైన్ ద్వారా గూగుల్ ఫార్మాట్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంది. ప్రతి పాఠశాలలో విద్యార్థుల హాజరు వివరాలు, దీంతో పాటు పాఠశాల ఉపాధ్యాయుల హాజరు తీరు, మధ్యాహ్న భోజన ఫథకాన్ని ఎంతమంది విద్యార్థులు ఉపయోగించుకుంటున్నారు ఇందులో నమోదు చేయాల్సి ఉంటుంది. అదేవిధంగా ప్రతి తరగతుల వారీగా విద్యార్థుల హాజరు వివరాలను కూడా ఈ ఫార్మాట్‌లో నమోదు చేసేలా ఇప్పటికే సంబంధిత జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారుల కార్యాలయాలకు ఆదేశాలు కూడా వచ్చాయి. ప్రతి రోజూ సీఆర్ఎంటీలు వారి వారి పరిధిలో ఉన్న ఐదు పాఠశాలల్లో ఈ మొత్తం వివరాలను సేకరించి గూగుల్ ఫార్మాట్‌లోని లింక్ ద్వారా వీటిని పంపేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

శ్రీకాశీవిశ్వేశ్వరుడికి ఆరుద్ర నక్షత్రం పూజలు,అభిషేకాలు

సంగం డిసెంబర్ 16 ప్రభాతవార్త సంగంలోని తిరమన కొండపై వెలసి ఉన్న శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి,రాజరాజేశ్వరీదేవి సన్నిధిలో ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకొని శివలింగానికి ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహించారు. సుగంధద్రవ్యాలతో స్వామి వారికి అభిషేకాలు చేశారు. పీఠాదిపతి రాజరాజేశ్వరానందస్వామి నేత్రుత్వంలో అభిషేకాలు పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారికి జరుగుతున్న పూజలు,అభిషేకాలు తిలకించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్ద ప్రసాదాలు అందజేశారు.

అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా

నెల్లూరు అర్బన్ డిసెంబర్ 16 ప్రభాతవార్త : దళిత మహిళలపై దాడి చేసి అవమానపరచి దౌర్జన్యం చేసిన మేకల కృష్ణమనాయుడు పై ఎస్‌సి, ఎస్టి అట్రాసిటి కేసు నమోదుచేసిఅరెస్ట్ చేయాలి అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు డిపి పోలయ్య డిమాండ్ చేసారు. అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సైదాపురం మండలం, జోగిపల్లి గ్రామంలోని దళిత మహిళలపై దాడిచేసి అవమానపరచి దౌర్జన్యం చేసిన మేకల కృష్ణమనాయుడు, తన అనుచరుల పై ఎస్సీ,ఎస్టి అట్రాసిటి కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని, దళితులకు రక్షణ కల్పించాలని, దళితులు సాగుచేస్తున్న అసైన్మెంటు భూముల పై అక్రమముగా ఇచ్చిన సెటిల్మెంటు పట్టాలను రద్దు చేయాలనీ డిమాండు చేస్తూ సోమవారం నెల్లూరు జిల్లా కలెక్టరు కార్యాలయము వద్ద దళితులతో కలిసి ధర్నా చేసి జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

సంచార జాతులకు నిత్యావసర సరులు పంపీణి

కోవూరు డిసెంబర్ 16 ప్రభాతవార్త : సంచార జాతులకు జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు దాతల సహకారంతో సోమవారం సాయింత్రం ఎన్పోర్స్మెంట్ డిప్యూటి తహసిల్దారు బాలకోటమ్మ నిత్యావసర సరుకులను వారందరికి పంపీణి చేసేలా చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఇటువంటి వారు నిత్యావసర సరుకులు లేక ఇబ్బందులు పడుతున్నారని జాయింట్ కలెక్టర్ దృష్టికి రాగా వారి ఆదేశాల మేరకు ఈనిత్యావసర సరుకులను వారికి పంపీణి చేయడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ రెవిన్యూ అధికారి నాగేశ్వరరావు రేషన్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కృష్ణారెడ్డి తదితరులున్నారు.

వైసీపీ కార్యకర్త షరీఫ్ పార్థివ దేహానికి పర్వత రెడ్డి నివాళి

నెల్లూరు రూరల్, డిసెంబర్ 16, ప్రభాతవార్త : సిటీ నియోజకవర్గంలోని 48 డివిజన్ వైస్సార్సీపీ కార్యకర్త షరీఫ్ మృతి చెందడంతో ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించిన. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆ కుటుంబానికి అన్ని విధాల అండగా నిలుస్తామని భరోసానిచ్చారు. ఆయనతో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖలీల్ అహ్మద్,హంజా హుస్సేని, సిద్ధిక్ అబ్దుల్ మస్తాన్, జమీర్, తౌఫిక్ పార్థివ దేహానికి నివాళులర్పించారు.

అభా, ఏబి-పిఎంజేఏవై పథకాల మధ్య ఉన్న వ్యత్యాసం పై ప్రజలకి అవగాహన కల్పించాలి

నెల్లూరు అర్బన్ డిసెంబర్ 16 ప్రభాతవార్త : అభా అంటే (ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్) ఇది రోగి యొక్క సమాచారాన్ని డిజిటల్‌గా కంప్యూటర్లో భద్రపరిచే దానికోసం ఉపయోగపడుతుందని, ఈ పథకానికి భారతీ య పౌరుడైతే అర్హులని బిజెపి జిల్లా కార్యదర్శి చిలక ప్రవీణ్ కుమార్ అన్నారు. ఏబి- పిఎంజేఏవై అంటే ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన అని, కేంద్ర ప్రభుత్వం నిరుపేదలకు సంవత్సరానికి ప్రతి వ్యక్తికి ఉచిత 5 లక్షల ఆరోగ్య బీమా అందిస్తుందని, దారిద్య రేఖకు దిగువన (బిపిఎల్) ఉన్న నిరుపేదలకు 70 సంవత్సరాలు వయసు దాటిన వారికి ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. ఈ పథకాల మధ్య ఉన్న వ్యత్యాసం ప్రజలలో అవగాహన లేకపోవడం వల్ల ఇంటర్నెట్, మీసేవ, సిఎస్‌సి కేంద్రాలలో కొంతమంది అభ (ఏబిహెచ్ఏ) కార్డు ఇచ్చి ఇదే ఆయుష్మాన్ భారత్ కార్డ్ అనీ దీనికి ఐదు లక్షలు ఉచితంగా ఇస్తారని అని ప్రజలను మోసం చేసి డబ్బులు తీసుకుంటున్నారని అన్నారు. అంతేకాకుండా అభ కార్డు తీసుకుని వెళ్లి ఇతర రాష్ట్రాల్లో ఉన్న ఆసుపత్రులకు వెళ్తే ఈ కార్డు చెల్లదు అన్న తర్వాత ప్రజలు తిరిగి వస్తున్నారనీ, ఇలా మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ పథకాల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలకు అర్థమయ్యేటట్లు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు మారం కృష్ణ, రాఘవులు, నారాయణ, ఓబిసి మోర్చా కార్యదర్శి రమేష్, నీలగిరి సంఘం మండల కార్యదర్శి రాహుల్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో ధనుర్మాస వ్రతాలు

కలువాయి డిసెంబర్ 16 ప్రభాతవార్త : మండలకేంద్రమైన కలువాయిలో వెలసి ఉన్న శ్రీ ఆదిలక్ష్మీ, చెంచులక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి,శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఆలయ వ్యవస్థాపకులు నరసయ్యస్వామి ఆధ్వర్యంలో సోమవారం నుండి ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ప్రతి ఏడాది లాగేనే ఆలయంలో స్వామి సన్నిధిలో అదే విధంగా గోదాదేవి సన్నిధిలో ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. ఆలయం నందు నిర్వహించిన పూజా కార్యక్రమంలో భాగంగా గోదాదేవి, శ్రీకృష్ణ భగవానునికి వ్రత పూజలను నిర్వహించారు. గోదాదేవి విరచిత 30 పాశురాలు స్వామి వారికి ఎంతో ప్రీతికరమని ఆలయ అర్చకులు సుదర్శన సోమశేఖర శర్మ భక్తులకు తెలియజేశారు. సోమవారం నుండి ప్రారంభమైన ధనుర్మాస వ్రత పూజలు తదుపరి జనవరి 14న గోదాదేవి కళ్యాణంతో ముగియనున్నట్లు అర్చకులు తెలిపారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్ద ప్రసాదా

గార్బేజ్ పాయింట్లు ఏర్పడకుండాపర్యవేక్షించండి కమిషనర్ సూర్యతేజ ఆదేశం

నెల్లూరు కార్పొరేషన్,డిసెంబర్ 16,ప్రభాతవార్త: నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేయకుండా, గార్బేజ్ పాయింట్లు ఏర్పడ కుండా పర్యవేక్షించాలని, ప్రణాళికాబద్ధంగా ఇంటింటి నుంచి చెత్త సేకరణ జర పాలని కమిషనర్ సూర్యతేజ ఆదేశించారు. స్థానిక 2 వ డివిజన్ పరిధిలోని 4 సచివాలయాలకు సంబంధించిన సిరి గార్డెన్, నరుకూరు, ఎస్. ఎల్. వి. రాయ ల్ ఎస్టేట్ తదితర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భా గంగా కమిషనర్ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లా డుతూ నగరపాలక సంస్థకు చెందిన స్థలాల్లో పార్కుల నిర్మాణం కోసం జంగిల్ క్లియరెన్స్ చేయించాలని ఆదేశించారు. గుడిపల్లిపాడు ప్రాంతంలో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ నుంచి స్థానికులందరికీ తాగునీటి కుళాయి కనెక్షన్లు వేగవంతం చేయాలని సూచించారు. నరుకూరు సమీపంలో అనధికార భవనం నిర్మాణం చేస్తుండటాన్ని గమనించిన కమిషనర్ విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు స్థానిక వార్డు సచివాలయ ప్లానింగ్ సెక్రటరీకి షోకాజు నోటీసు జారీ చేయమని ఆదేశించారు. గుడిపల్లిపాడు డ్రైను కాలువల నిర్మాణాలను వర్క్ ఆర్డర్ ఇచ్చినప్ప టికీ మొదలుపెట్టని కారణంతో ఇంచార్జ్ ఏ.ఈ కి, స్థానిక వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శికి షో కాజు నోటీసులు జారీ చేయాలని కమిషనర్ ఆదేశిం చారు. స్థానికంగా ఉన్న ప్రధాన పంట కాలువకు సంబంధించిన సమస్యలను పబ్లిక్ హెల్త్ ఎస్.ఈ దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. పారిశుధ్య నిర్వహణ పనులను క్రమం తప్పకుండా నిర్వహించేలా సచివాలయ సిబ్బంది, అధికారులు పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 2 వ డివిజన్ కార్పొరేటర్ రామ్మోహన్, నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభా గం అధికారులు, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

అక్కరాజువారికండ్రికలో కొనసాగుతున్న భూ వివాదాలు

బిట్రగుంట డిసెంబర్ 16 ప్రభాతవార్త: బోగోలు మేజర్ పంచాయతీలోని అక్క రాజు వారికండ్రిక లో ఇనాం,అటవీ భూముల్లో, మేత పోరంబోకు లలో భూ వివాదాలు కొనసాగుతున్నాయి. ఈ గ్రామంలో కొన్ని సర్వే నెంబర్లకు సంబం ధించి భూములు వివాదాస్పదంగా మారి గత కొద్ది రోజుల నుండి తీవ్రవాదో పవాదాలు, వాగ్వివాదాలు జరుగుతున్నాయి పలుమార్లు ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లిన పరిష్కారానికి నోచుకుపోవడంతో శాంతిభద్రతలకు తీవ్ర విఘాదం కలిగే అవకాశం ఉంది. సోమవారం కూడా గ్రామంలో ఈ భూ ముల్లో తమకు హక్కు ఉందని రికార్డు పరంగా సర్వహక్కులు కలిగి ఉన్నామని కొంతమంది దున్నకాలు చేస్తుంటే గ్రామస్తుల అడ్డుకున్నారు. ఈ వివాదనికి ఇకనైనా రెవిన్యూ,పోలీస్ యంత్రాంగం స్పందించి చర్యలు తీసుకోకపోతే శాంతి భద్రతలకు తీవ్ర సమస్య ఏర్పడే అవకాశం ఉంది.మరి అధికారులు ఏ విధంగా స్పందిస్తారో చూడాల్సి వుంది.

పలు ఆసుపత్రుల్లో ఆకస్మిక తనిఖీలు

నెల్లూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త-వైద్యం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మల్లి పెంచలయ్య ఆదేశాల మేరకు అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ ఖాదర్ వలి మాస్ మీడియా అధికారి కే.కనకరత్నంలు పలు ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులలోని స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేశారు. సోమవారం నగరంలోని అపోలో ఆసుపత్రి దుర్గా ఆసుపత్రి, నారాయణ ఆసుపత్రి, మెడికవర్ ఆసుపత్రి లోని స్కానింగ్ కేంద్రాలను, శ్రీనివాస్ స్కానింగ్ సెంటర్‌ను తనిఖీ చేశారు. స్కా నింగ్‌కు సంబంధించిన రికార్డులు, నివేదికలు, ఫారమ్- ఎప్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ ఖాదర్ వలి ఆయా ఆసుపత్రుల యాజమాన్యాలతో మాట్లాడుతూ పీసీ అండ్ పీఎన్డీఏ యాక్ట్ ప్రకారం ఎట్టి పరిస్థితుల్లోనూ లింగనిర్ధారణ పరీక్షలు చేయరాదని సూచించారు. ధరల పట్టికను స్కానింగ్ కేంద్రాల వద్ద ప్రదర్శించాలన్నారు. స్కానింగ్ వేసిన ప్రతి గర్భిణీ వివరాలను ఆన్‌లైన్ పోర్టల్లో నమోదు చేయాలని తెలిపారు. అలా నమో దు చేయని వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. క్షయ నివారణ జిల్లా కోఆర్డినేటర్ విజయకుమార్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన కెఎన్ఆర్ విద్యార్థులు

నెల్లూరు,డిసెంబరు16 ప్రభాత వార్త-విద్య 21 నుండి అయో ధ్యలో జరుగనున్న జాతీయ స్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్టుకు తమ పాఠశాల విద్యార్థులు చిరంజీవి, పవిత్ర, నవీన్, భార్గవిలు ఎంపిక కావ టం సంతోషంగా ఉందని కెఎ న్ఆర్ పాఠశాల ప్రదానోపాధ్యా యులు విజయ్‌ప్రకాష్ తెలిపారు. సోమవారం స్థానిక పాఠశాలలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థుల అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మండలస్థాయి, జిల్లాస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచి రాష్ట్ర జట్టులో స్థానం దిక్కించుకున్న తమ విద్యార్థులు జాతీయ స్థాయిలో కూడా విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. కాగా నగరంలోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయస్థాయికి ఎంపిక కావటం పట్ల పలువురు క్రీడా ప్రముఖులు వారికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమలో కోచ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లా నోడల్ అధికారి పట్నాయక్ జిల్లా పర్యటన

నెల్లూరు అర్బన్, డిసెంబర్16, ప్రభాతవార్త జలశక్తి అభియాన్ సెంట్రల్ గవర్న మెంట్ సంబంధించి జిల్లా నోడల్ అధికారి సచ్చేంద్ర కుమార్ పట్నాయక్ నెల్లూ రుకి విచ్చేశారు. గత మాన్సున్ విసిట్‌కి సంబంధించి జూలైలో వచ్చిన పట్నా యక్ అప్పటి వాతావరణం వర్షాలు పరిశీలించి విజమూరు వరికుంటపాడు కలిగిరి మండలాల్లో పర్యటించి, మండలాలు ఏ విధంగా ఉన్నాయో పర్యటించి వెళ్లిన విషయం విధేయతమే. మళ్లీ నేడు నెల్లూరు జిల్లాకు విచ్చేసిన సచ్చేంద్ర కుమార్ పట్నాయక్ వర్షాల తర్వాత తాను పర్యటించిన మండలాలు ఏ విధంగా ఉన్నాయో మరల,పర్యటించేందుకు నేడు జిల్లాకి, విచ్చేయనున్నారు.

సమస్యలపై అర్జీలు స్వీకరించిన చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా

బుచ్చి డిసెంబర్ 16 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని మున్సిఫల్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్‌డే సందర్భంగా చైర్‌పర్సన్ మో ర్ల సుప్రజా సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ప్రజలు కొంతమంది అర్జీలు ఇచ్చినట్లు ఆమె తెలిపారు. అలాగే కౌన్సిలర్లు కూడా అర్జీలు సమర్పించారు. కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ,కౌన్సిలర్ యానాదిరెడ్డి సమస్యపైన అర్జీ సమర్పించారు.చైర్‌పర్సన్ సుప్రజా మాట్లాడుతు ప్రజలుగ్రీవెన్స్‌డేని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ ,పఠాన్ నస్రీన్,కౌన్సిలర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

దోపిడీకేసులో ఇద్దరు అరెస్ట్ : డీఎస్పీ పి.శ్రీధర్

కావలి, డిసెంబర్16 ప్రభాతవార్త దోపిడీకేసులో ముగ్గురు నిందితులను గుర్తిం చినట్లు ఇద్దరిని అరెస్ట్‌చేయడం జరిగిందని, మరొకరిని అరెస్ట్ చేయాల్సి ఉందని కావలి డీఎస్పీ పి.శ్రీధర్ తెలిపారు. కావలి పోలీసు సబ్‌డివిజన్ పరిధిలో ఉద యగిరి మండలం గడ్డంవారిపల్లి గ్రామంలో కోదారి పద్మావతిని మోటార్‌బైక్‌మీద వచ్చి ముగ్గురు నిందితులు దోపిడీకి పాల్పడ్డారని ఆయన తెలిపారు. ఈ సంఘ టనకు సంబంధించి సోమవారం కావలి డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. 13వ తేదీ గడ్డంవా రిపల్లి గ్రామంలో కోదారి పద్మావతి వెళుతుండగా ఆమె మెడలో బంగా రుదండ ను దోపిడీచేశారన్నారు.బాధితురాలి ఫిర్యాదును పురస్కరించుకుని ఉదయగిరి స్టేషన్‌లో కేసు నమోదుచేయడం జరిగిందన్నారు. ఈ కేసుకు సంబంధించి ఉద యగిరి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎన్.వెంకట్రావు ఆధ్వర్యంలో నిందితులను పట్టుకు నేందుకు కొన్ని టీమ్‌లను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఈ కేసుకు సంబం ధించి సోమవారం దుత్తలూరు మండలం సోమలరేగడ గ్రామసమీపంలో వెలు గొండ కాలువకట్టకింద ఇద్దరు ముద్దాయిలు దొరికారన్నారు. ఇంకొకవ్యక్తి పట్టు బడాల్సి ఉందన్నారు. చెడుఅలవాట్లకులోనై చెడుతిరుగుళ్లు తిరుగుతూ మద్యం సేవిస్తూ, సిగరెట్లు తాగుతూ డబ్బులకోసం చిన్నచిన్న దొంగతనాలు చేస్తున్నార న్నారు. అందులో భాగంగా పట్టుబడిన నాగూర్‌బాషా, షేక్.ఆరీఫ్‌లు రేపల్లె పోలీసుస్టేషన్ పరిధిలో గొర్రెలు దొంగిలించిన కేసులో జైలుకెళ్లారన్నారు. జైలు నుంచి బయటపడి బైల్స్‌పని నిమిత్తం ఉదయగిరి అడవిపేరంటాళ్లమ్మ గుడి పక్కన ఉన్న కాలనీలోని ఇంటికి 5మందితో వచ్చారన్నారు. ఆరిఫ్ పనిచేయు కాలనీలో జనసంచారం తక్కువగా ఉన్నారని ముసలివాళ్ల బంగారువస్తువులు దొంగిలిస్తే డబ్బులు బాగా వస్తాయని ఆలోచించారన్నారు. పనిముగించుకుని ఇంటికి వెళ్లినతర్వాత షేక్.నాగూర్‌బాషా, లక్ష్మీనరసింహం, షేక్.ఆరీఫ్‌లు నడచి వెళుతున్న మహిళమెడలో బంగారుచెయిన్ లాక్కోవడానికి ప్రయత్నించగా ఆమె పెనుగులాడిందన్నారు. ఆరిఫ్ ఆమె చేతులు వెనక్కిపట్టుకోగా మిగతా ఇద్దరూ ఆమె గొంతును పట్టుకుని పిసుకుతూ చంపడానికి ప్రయత్నించగా ఆమె మెడ లోని చెయిన్‌ను లాక్కొని బైక్‌మీద పారిపోయారన్నారు. గ్రామస్తులు కారులో, బైకులపై ముద్దాయిలను వెంబడించారన్నారు. దొరికిపోతామేమోనన్న భయంతో అడవిలోకి పారిపోయారన్నారు.ఈ కేసు ఛేదించేందుకు జిల్లాఎస్పీ జి.కృష్ణకాంత్ ఆదేశాలమేరకు తన పర్యవేక్షణలో ఉదయగిరి సిఐ వెంకట్రావు అన్నీ కోణాలలో దర్యాప్తుచేసి నిందితులను పట్టుకోవడం జరిగిందన్నారు.

-నిందితులంతా గుంటూరు ప్రాంతంవారే.... మహిళమెడలో బంగారం దోపిడీకి పాల్పడ్డ నిందితులు అందరూ గుంటూరు ప్రాంతానికి చెందినవారేనని డిఎస్పీ పి.శ్రీధర్ తెలిపారు. గుంటూరు పట్టణం గోరంట్ల సాయిబాబాగుడి వీధిలో నివసిస్తున్న షేక్.ఆరీఫ్, అమరావతి రోడ్డులో నివసిస్తున్న షేక్.నాగూర్‌బాషా, గోరంట్ల గుంటూరు టౌన్‌కు చెందిన లక్ష్మీనరసింహాలు ఈ దోపిడీకి పాల్పడ్డా రన్నారు. లక్ష్మీనరసింహ పట్టుపడకపోగా మిగిలిన ఇద్దరిని అరెస్ట్‌చేసి బంగా రుదండను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. నిందితులందరూ 22 సంవత్సరాలలోపువారేనన్నారు. ముద్దాయిలను పట్టుకోవడంలో సహకరించిన సిబ్బంది కే.ప్రసాద్, డి.చెన్నయ్య, యన్.అనిల్, ఏ.ప్రభాకర్, డి.ప్రసాద్, ఏ.శ్రీ నివాసులు, బి.పండరీనాథ్‌లను డీఎస్పీ శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో ఉదయగిరి సిఐ ఎన్.వెంట్రావు, ఉదయగిరి ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : మాజీ ఎమ్మెల్యే

దుత్తలూరు,డిసెంబర్ 16,ప్రభాతవార్త : రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఉదయగిరి మాజీ శాసన సభ్యులు కంభం విజయరామిరెడ్డి అన్నారు.ఇటీవల కురిసిన ఫెంగల్ తుఫాన్ కారణంగా శనగ పంట పండించే రైతులు తీవ్రంగా నష్టపోవడంతో ప్రభుత్వం 80 శాతం సబ్సిడితో అందించిన శనగలను మాజీ శాసన సభ్యులు కంభం విజయరామిరెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందన్నారు.తుఫాన్ ప్రభావంతో రైతులు నష్ట పోగా వారికి ఆసరాగా నిలుస్తు తిరిగి పంటలను సాగుచేసుకునేలా విత్తనాలను అందించడం ఆనంద దాయకం అన్నారు.ఈ కార్యక్రమములో ఎడిఎ చెన్నారెడ్డి,మండల వ్యవసాయా ధికారి ఎన్ వెంకటసుబ్బారెడ్డి,ఏఈఓ లు,వీఏఏలు,రైతులు పాల్గొన్నారు.

పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నగర వైస్సార్సీపీ నాయకుల భేటీ

నెల్లూరు రూరల్, డిసెంబర్ 16, ప్రభాతవార్త నెల్లూరు వైసీపీ నగర నియోజ కవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డితో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు అబ్దుల్ మస్తాన్ ఆధ్వర్యంలో నెల్లూరు రాంజీ నగర్‌లోని నగర కార్యాలయం లో వాటర్ ప్లాంట్ జిలాని అనుచరులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా అందరం కలిసికట్టుగా పనిచేసి పార్టీని బలోపేతం చేద్దామని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వారికి సూచించారు. డివిజన్ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార దిశగా పోరాటం చేద్దామని చెప్పారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తెచ్చుకొని జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని వారికి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు.

రాపూరులో లోపిస్తున్న పారిశుధ్యం ..ప్రభలతున్న వ్యాధులు

వైరల్ జ్వరాలతో అల్లాడుతున్న ప్రజలు

రాపూరు,డిసెంబరు16ప్రభాతవార్త ప్రస్తుత సీజన్‌లో రాపూరు మండలంలోని పలు గ్రామాలలో ప్రజలువిషజ్వరాలతో అల్లాడిపోతున్నారు. ప్రధా నంగా జోరేపల్లి,సిద్దవరం,పంగిలి గ్రామాల్లో ప్రజలు జ్వరాలు బారిన పడుతున్న,వర్షాకాలం ప్రభావంతో గ్రామాలలోపారిశుధ్యం లోపించి నీటి నిల్వలలో దోమలు చేరి అవి కుట్టడంతో జ్వరాలు పెద్దఎత్తున విజృంభిస్తున్నాయి. దోమల నివారణకు పంచాయి తీలకు గతంలో ఫాగింగ్‌మిషన్‌లు ఇచ్చినప్పటికి పంచాయితీ అధికారులు మాత్రం వాటిని విని యోగించినపాపాన పోవడం లేదు. దీనికి తోడు గ్రా మాలలో బ్లీచింగ్ చల్లడం,దోమల నివారణకు స్ప్రే చేయడం వంటి పనులు చేయాల్సిన ఆరోగ్య సిబ్బం ది ఆ విషయాలనే మరిచి పోయారు. గ్రామ సచి వాయలలో ప్రత్యేకంగా ఆరోగ్య కార్యకర్తలు, కమ్యూ నిటీ మేడికల్ ఆఫిసర్‌లు వున్నప్పటికి వారితో సమ న్వయం చేసుకోని గ్రామాలలో వైద్య సేవలు అందిం చాల్సిన వైద్య అధికారులు కానరావడం లేదు. దీం తో గ్రామాలు జ్వరాల బారిన పడి అల్లాడుతు న్నా రు. జ్వరాలు వచ్చిన వారు అనేక మంది నెల్లూరు లోని ప్రవేటు ఆసుపత్రిలలో చేరి బిల్లులు చెల్లిం చలేక అప్పులభారిన పడి అల్లాడుతున్నారు. దీనికి తోడు జ్వరాలు తగ్గినప్పటికి వంటి నోప్పు లు,కీళ్ళ నోప్పులు తగ్గక ప్రజలు అల్లాడుతున్నారు. ఇప్పటి కైనా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులు స్పందించి, గ్రామాలలో దోమల నివారణా చర్యలు చేపట్టడంతో పాటు, ప్రత్యేక వైద్య శిభిరాలు ఏర్పాటుచేసి విజృం బిస్తున్న, డెంగ్యూ మలేరియా,చికిన్ గున్యా జ్వరాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. జిల్లా పంచా యితీ అధికారులు స్పం దించి అన్ని పంచాయితీలలో పారిశుధ్య చర్యలపై స్పేషల్ డ్రైవ్ చేపట్టడంతో పాటు, దోమలని వారణ కు ఫాగింగ్ చేసేలా చర్యలు తీ సుకోవాలని ప్రజలు కోరుతున్నారు.రాపూరు పంచాయితీలో పలు కూ డళ్ళలో చెత్త పేరుకుపోయింది. ప్రధానంగా శివాల యం,బజారువీది, కోత్తపేట ప్రాంతలలో చెత్త కుప్ప లలో చెత్త పేరుకు పోయిఅక్కడ పందులు, కుక్కలు చేరి చెత్తదుర్గంధం వెదజళ్ళుతూరోడ్డుపై అంతాచెల్లా చెదురుగాపడటంతో ప్రజలు నడవడానికి సైతం ఇబ్బందిపడుతున్నారు.వెంటనే పంచాయితీలో చెత్త తోలగింపుచర్యలుచేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

జాతీయ ఇంధనపొదుపు వారోత్సవాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

కావలి, డిసెంబర్16 ప్రభాతవార్త జాతీయ ఇంధనపొదుపు వారోత్సవాల బ్యానర్‌ను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. కా వలి ముసునూరులోని ఎమ్మెల్యే దగుమాటి టిడిపి కార్యాలయంలో సోమ వారం విద్యుత్‌శాఖ అధికారులు తరలివెళ్లి వారోత్సవాల బ్యానర్‌ను ఆవిష్క రింపచేశారు. విద్యుత్‌పొదుపుపై ఎమ్మెల్యే దగుమాటి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ కావలి ఈఈ కేయస్ బెనర్జీ, డిప్యూటీ ఈఈ రవికుమార్‌రెడ్డి, కలిగిరి డిప్యూటి ఈఈ టి.కృష్ణమోహన్‌బాబు, కావలి ఒన్ టౌన్ ఏఈ వై.వంసతరావు, రూరల్ ఏఈ సిహెచ్ శ్రీనివాసులురెడ్డి, అల్లూరు, అల్లూరు రూరల్, బోగోలు, దగదర్తి ఏఈలు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

ఆత్మకూరు,డిసెంబర్16ప్రభాతవార్త: ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి మండలంలోని పడకండ్ల ఉపసర్పంచ్ తుమ్మల చెంచురామిరెడ్డి కుమారుడి వివాహం జరిగింది. వారిని విక్రమ్‌రెడ్డి సోమ వారం వారి నివాసానికి వెళ్ళి నూతన దంపతులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు.

మాజీఎమ్మెల్యే మేకపాటి పరామర్శ

ఆత్మకూరు,డిసెంబర్16ప్రభాతవార్త: ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి మండలంలోని గండ్లవీడు, పడకండ్ల గ్రామాల్లో ఇటీవల కుటుంబసభ్యులను కోల్పోయిన ఇరుకుటుంబాల వారిని పరామ ర్శించారు. పడకండ్ల గ్రామంలో వాలంటీర్‌గా పనిచేస్తూ మృతిచెందిన నిక్కం కార్తీక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్తీక్ మృతికి గల కారణాలను తెలుసుకొని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అదే విధంగా గండ్లవీడు ఎస్సీ కాలనీలో మొద్దు వెంకటయ్య ఇటీవల హఠాన్మరణం చెందడంతో వారి కుటుంబాన్ని మేకపాటి విక్రమ్‌రెడ్డి పరామర్శించారు. ఈకార్యక్రమంలో ఆత్మ కూరు జడ్పీటిసి సభ్యులు పి.ప్రసన్నలక్ష్మి, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు కొండా వెంకటేశ్వర్లు , కౌన్సిలర్ సి.హెచ్.కామాక్షయ్యనాయుడు, వైసిపి నాయకులు ఎన్.ప్రతాప్‌రెడ్డి, ఎం.రాజేంద్రనాయుడు, కె.దొరస్వామి నాయుడు, కె.శ్రీని వాసులురెడ్డి, బి.రవికుమార్‌రెడ్డి, సి.హెచ్.శ్రీబాలు.తదితరులు పాల్గొన్నారు.

సంధ్య హాచరీలో వలస కార్మికుడు మృతి

ఉలవపాడు, డిసెంబర్ 16, ప్రభాతవార్త ఉలవపాడు మండలం కరేడు పంచా యతీ భట్టి సోమయ్య పాలెంలో గల సం ధ్య హాచరి నందు ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తున్న శ్రీకా కుళం జిల్లా బత్తిలి గ్రా మానికి చెందిన కొం పల శ్రీనివాసరావు (45) సోమవారం ఉద యం సంధ్య హాచ రిలో నీటి సరఫరా కోసం సముద్రం ఒ డ్డున ఉన్న మోటారు షెడ్డు వద్ద కు వెళ్ళాడు.మోటారు స్విచ్ వేయడానికి వెళ్లిన శ్రీనివాసరావు చాలా సేపటి వరకు రాకపోవడంతో హాచరీ సిబ్బంది వెళ్ళి చూడగా శ్రీనివాసరావు కరెంటు షాక్ తగిలి పడిపోయినట్లు గమణించారు. వెంటనే హాచరీ సిబ్బంది శ్రీనివాసరావును ఉలవపాడు గవర్నమెంట్ ఆసు పత్రికి తరలించారు. ఉలవపాడు గవర్నమెంట్ డ్యూటీ డాక్టర్ శ్రీనివాస రావు ను పరీక్షించి అప్పటికే మరణించినట్లు నిర్ధారించారు. హాచరి సిబ్బంది పోలీసు వారికి రిపోర్టు ఇవ్వగా సదరు రిపోర్టుపై ఉలవపాడు పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అంకమ్మ తెలిపారు.

ఆశ్రమ కమిటీ వైస్ ఛైర్మన్‌గా అప్పారావు నియామకం

వెంకటాచలం,డిసెంబర్ 16,ప్రభాతవార్త: గొలగముడి భగవాన్ వెంకయ్య స్వామి ఆశ్రమ కమిటీ వైస్ ఛైర్మన్‌గా ఉన్న శ్రీ నాగిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ఆరోగ్య కారణాలరీత్యా తన పదవికి రాజీనామా చేయడంతో వైస్ ఛైర్మన్ హైకోర్ట్ న్యాయమూర్తిగా పదివి విరమణ చేసిన జస్టిస్ శ్రీ కె.ఎస్ అప్పారావు ను నియమించారు దీంతో సోమవారం వెంకటాచలం మండలంలోని గొలగ మూడిలో ఉన్న భగవాన్ వెంకయ్య స్వామి ఆశ్రమ కమిటీ సమావేశ మంది రంలో వైస్ ఛైర్మన్‌గా ఈఓ బాలసుబ్రహ్మణ్యం సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు.

ఘనంగా సింహపురి యునైటెడ్ క్యారల్స్ కార్యక్రమం

నెల్లూరు,డిసెంబరు16 ప్రభాతవార్త-విద్య సింహపురి అసోసియేట్స్ ఇన్ క్రిస్ట్ ఛైర్మన్ జి.అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన సిం హపురి యునైటెడ్ క్యారల్స్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం సా యంత్రం నగరంలోని స్థానిక ఎబిఎం కాం ఫౌండ్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ గాం ధీబొమ్మ సెంటర్,విఆర్‌సి సెంటర్, ఆర్టీసీ, కేవీఆర్, నిప్పోసెంటర్, వేదాయపాలెం, డైకస్‌రోడ్డు మీదుగా బట్టా వ్డి పాలెం వరకు సాగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి లుగా బిషప్‌మోస్ట్ రెవరెండ్ ఎండి ప్రకాశం పాల్గొని బెలూన్‌లను గాలిలో ఎగురవేసి ర్యా లీని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నగరంలోని క్రైస్తవులు అందరూ కలిసి పండుగా ఈ యునైటెడ్ క్యారల్స్‌ను జరుపుకోవటం సంతోషంగా ఉందన్నారు. అరుణ్ కుమార్ మాట్లాడుతు ఏసు జీవిత చరిత్రను అందరికి తెలిపేందుకు ఈ కార్యక్రమాన్ని గత అనేక సంవ త్సరాలుగా జరుపుతున్నామన్నారు. ఇందుకు సహకరించిన అందరికి ఆయన ధన్య వాదాలుతెలిపారు. అలాగే జిల్లా వాసులకు ముందస్తు కిస్టమస్ శుభాకాంక్షలు తెలి పారు.ఈ కార్యక్రమంలో డేవిడ్ దయాకర్, పి.జానీ జో, సతీష్ ముద్ద, రాజశేఖర్, ఇన్నయ్య, సురేంద్రబాబు, విద్యాధర్, దినేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా ముగిసిన పోలీస్ క్రీడా పోటీలు

- ఓవరాల్ ఛాంపియన్స్‌గా ఏఆర్ పోలీస్ విభాగం
- విజేతలకు సీన్స్ అందజేసిన ఎస్పీ కృష్ణ కాంత్

నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 16 ప్రభాతవార్త : నెల్లూరు నగరంలో జరిగిన పోలీస్ స్పోర్ట్స్ మీట్ లో పురుషులు, మహిళలు రెండు విభాగాల్లోనూ జిల్లా ఆర్మ్డ్ రిజ ర్వ్ పోలీస్ విభాగం ఓవరాల్ ఛాంపియన్స్‌గా నిలిచారు. జిల్లా పోలీస్ కవాతు మై దానంలో గత రెండు రోజులుగా జరుగుతున్న పోలీస్ స్పోర్ట్స్ మీట్ 2024 ఆదివారం సాయంత్రం అట్టహాసంగా జరిగిన ముగింపు వేడుకలు ఉల్లాస వాతావర ణంలో ముగిశాయి. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐదు పోలీస్ సబ్ డివిజన్లు, జిల్లా పోలీ స్ కార్యాలయం, ఏఆర్ పోలీస్ విభాగాల తరపున క్రీడాకారులు పలు క్రీడాంశాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

- అన్ని పోటీల్లోనూ ఏ ఆర్ పోలీసులదే హవా..పోలీస్ క్రీడా పోటీలలో ఫుట్ బాల్ మినహా దాదాపు అన్ని క్రీడాంశాలలో ఏఆర్ పోలీస్ విభాగం క్రీడాకారులు పూ ర్తి సత్తా చాటారు. కబడి, వాలీబాల్, లాంగ్ జంప్, హై జంప్, అథ్లెటిక్స్, టగ్ ఆఫ్ వార్ తదితర విభాగాల్లో ఆర్మ్ రిజర్వ్ పోలీస్ విభాగపు పురుషుల, మహిళల జట్లుసత్తా చా